## టీమిండియా ఓటమి..


దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టులో భారత జట్టు అనుసరించిన వ్యూహంపై మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. టెస్టు మ్యాచ్‌లను మూడు రోజుల్లో ముగించడం కాకుండా, ఐదు రోజుల పాటు ఆడి గెలవడంపై దృష్టి పెట్టాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఆయన సూచించాడు.



# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 18-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:293 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఇస్త్రీ పెట్టెలో బంగారం అక్రమ రవాణా

- శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత
- రూ.1.55 కోట్ల విలువైన 11 గోల్డ్ బార్స్ స్వాధీనం
- షార్జా నుంచి వచ్చిన ప్రయాణికుడి లగేజీలో గుర్తించిన అధికారులు

హైదరాబాద్,నవంబర్17,(నిజం చెప్తుతాం)
శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. షార్జా నుండి హైదరాబాద్ వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద నుండి రూ. 1.55 కోట్ల విలువైన బంగారాన్ని పట్టుకున్నారు.

## 42 శాతం టికెట్లు బీసీలకు కేటాయించే యోచనలో
# కాంగ్రెస్ ప్రభుత్వం

స్థానిక ఎన్నికలపై నేడు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం.. బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

- ఈ నెల 24లోగా షెడ్యూల్ ప్రకటించాలని హైకోర్టు ఆదేశం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేసిన కోర్టులు
- 50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి
- ఎన్నికలు ఆలస్యమైతే కేంద్ర నిధులు నిలిచిపోయే ప్రమాదం




హైదరాబాద్,నవంబర్17,(నిజం చెప్తుతాం)
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 24వ తేదీలోగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని హైకోర్టు గడువు విధించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి ఒక స్పష్టత ఇవ్వనున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు, సుప్రీంకోర్టు రెండూ పక్కనపెట్టడంతో ఎన్నికల ప్రక్రియలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిబంధనను ఈ జీవో ఉల్లంఘిస్తోందని న్యాయస్థానాలు స్పష్టం చేశాయి. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న 27 శాతం బీసీ రిజర్వేషన్లతో 50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలు నిర్వహించాలని కోర్టులు సూచించాయి.అయితే, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు జరపాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## తెరుచుకున్న శబరిమల అయ్యప్ప ఆలయం

- కొత్త మేల్‌శాంతి ప్రసాద్ నంబూద్రి చేతుల మీదుగా పూజలు ప్రారంభం
- మండల పూజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన కేరళ ప్రభుత్వం
- పంపా నుంచి సన్నిధానం వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు, ఆక్సిజన్ కేంద్రాలు

నవంబర్17,(నిజం చెప్తుతాం)
శబరిమలలో కొలువైన అయ్యప్ప స్వామి ఆలయం మండల పూజల కోసం తెరుచుకుంది. భక్తుల శరణుఘోషల మధ్య నిన్న సాయంత్రం 5 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచారు. నూతన మేల్‌శాంతిగా ఎంపికైన ప్రసాద్ నంబూద్రి, పవిత్ర పద్దెనిమిది మెట్లు ఎక్కి, సన్నిధానం తలుపులు తెరిచి తొలి పూజలు నిర్వహించారు. దీంతో మండలం రోజుల పాటు జరిగే అయ్యప్ప దీక్షల పూజా కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి.మండల పూజల సీజన్ సందర్భంగా శబరిమలకు వచ్చే భక్తుల కోసం కేరళ ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠమైన చర్యలు తీసుకుంది.



## బీహార్‌లో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

- బీహార్ సీఎంగా పదోసారి ప్రమాణం చేయనున్న నితీశ్ కుమార్
- ఈనెల 19 లేదా 20న కొత్త ప్రభుత్వ ఏర్పాటు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీలో ఖరారైన కేబినెట్ కూర్పు

నవంబర్17,(నిజం చెప్తుతాం)
బీహార్ సీఎంగా జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. ఆయన పదోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నెల 19 లేదా 20వ తేదీన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది.


## సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం

42 మంది భారత యాత్రికుల సజీవ దహనం..

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో 42 మంది సజీవ దహనం
- మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ దుర్ఘటన



నవంబర్17,(నిజం చెప్తుతాం)
సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 42 మంది భారత యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. యాత్రికులతో ప్రయాణిస్తున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో మంటలు చెలరేగి వారంతా సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో మరణించిన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందినవారే ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది.వివరాల్లోకి వెళితే, పవిత్ర మక్కా యాత్రను ముగించుకుని యాత్రికులు బస్సులో మదీనా నగరానికి బయలుదేరారు.



## ఢిల్లీని కమ్మేసిన కాలుష్యపు పొగ

- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో కొనసాగుతున్న వాయు కాలుష్య సంక్షోభం
- గాలి నాణ్యత 'తీవ్ర' కేటగిరీకి పడిపోవడంతో దట్టమైన పొగ

న్యూఢిల్లీ,నవంబర్17,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యపు పొగ కమ్మేసింది. ఈరోజు కూడా ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతంలో (ఎన్‌సీఆర్) గాలి నాణ్యత 'చాలా ప్రమాదకరం' నుంచి 'తీవ్ర' స్థాయిలోనే కొనసాగుతోంది.



## గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలు తొలగించిన హైడ్రా

- అక్రమ కట్టడాలపై హైకోర్టును ఆశ్రయించిన స్థానికులు
- గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ వద్ద హైకోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాల కూల్చివేత

హైదరాబాద్,నవంబర్17,(నిజం చెప్తుతాం)
నగరంలోని కీలక ప్రాంతమైన గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. సంధ్య కన్వెన్షన్ సమీపంలో అనుమతులు లేకుండా నిర్మించిన పలు కట్టడాలను ఈరోజు కూల్చివేశారు.వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్?సీఐ) ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్‌లో కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు.



## ఆముదం గింజలతో ఉగ్రవాదుల కొత్త వ్యూహం

- ఆముదం గింజల నుంచి ప్రాణాంతకమైన రెసిన్ విషం తయారీ
- రెండు ఉప్పు రవ్వలంత పరిమాణంతోనే మనిషిని చంపగలదు
- ఈ విషానికి ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి విరుగుడు లేదు

న్యూఢిల్లీ,నవంబర్17,(నిజం చెప్తుతాం)
దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు కొత్త, అత్యంత ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు ఉప్పు రవ్వలంత పరిమాణంతో మనిషి ప్రాణాలను తీయగల 'రెసిన్' అనే విషాన్ని ఆయుధంగా వాడేందుకు కుట్ర పన్నుతున్నారు.

## సౌదీ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

- సౌదీ అరేబియాలో భారత యాత్రికుల బస్సుకు ఘోర ప్రమాదం
- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో 42 మంది సజీవ దహనం
- ఘటనపై స్పందించిన సీఎం రేవంత్.. సహాయక చర్యలకు ఆదేశం



హైదరాబాద్,నవంబర్17,(నిజం చెప్తుతాం)
సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 42 మంది భారత యాత్రికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఉమ్రా యాత్ర ముగించుకుని మక్కా నుంచి మదీనాకు వెళుతున్న బస్సు, బదర్-మదీనా మధ్యలోని ముఫరహత్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది.

## స్పీకర్‌కు సుప్రీంకోర్టు కొత్త డెడ్‌లైన్

- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ల విచారణ
- నిర్ణయం తీసుకునేందుకు స్పీకర్‌కు మరో 4 వారాల గడువు
- గతంలో ఇచ్చిన గడువు ముగిసిందని సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్



హైదరాబాద్,నవంబర్17,(నిజం చెప్తుతాం)
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు మరో నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఈలోగా తుది నిర్ణయాన్ని ప్రకటించాలని ధర్మాసనం స్పష్టంగా ఆదేశించింది.గతంలో జులై 31వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ, స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది.కోర్టు ఆదేశాలను అమలు చేయని స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలని, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తన పిటిషన్లలో కోరింది.అయితే, బీఆర్ఎస్ పిటిషన్లు వేయడానికి ముందే స్పీకర్ కూడా సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారమే అనర్హత ప్రక్రియను ప్రారంభించానని, అయితే నిర్ణయం తీసుకోవడానికి మరికొంత సమయం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సౌజన్యంతో కీళ్ల నొప్పులతో బాధపడుతున్న బాధితురాలికి మెడిసిన్ అందజేత

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 17,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కడారి లక్ష్మమ్మ,ఇటీవల అనారోగ్యానికి గురైంది.ఈమె తీవ్ర కీళ్ల నొప్పుల వ్యాధితో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ నారాయణపురం సభ్యులచే విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్,సత్వరమే స్పందించి కడారి లక్ష్మమ్మ రెండు నెలలకు సరిపడా మందులను ఆమెకు అందించారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## జూలూరు-పిల్లాయిపల్లి బీటీ రోడ్డు పనులు పూర్తి..!

### -హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

భూదాన్ పోచంపల్లి,నవంబర్ 17,(నిజం చెపుతాం) :- యాదాద్రిభువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు నుంచి పిల్లాయిపల్లి వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. జూలూరు నుంచి అల్లీనగర్, పెద్దగూడెం గ్రామాల మీదుగా పిల్లాయిపల్లి వరకు గల ఏడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. అడుగడుగునా గుంతల మయం కావడంతో వర్షాకాలంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు బాగాలేని కారణంగా గతంలో ఈ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సు కూడా బంద్ అయింది. తిరిగి అధికారుల చొరవతో బస్సును పునరుద్ధరించారు. అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గతంలో ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఈమేరకు గత ప్రభుత్వం రూ. కోటి 80 లక్షలు మంజూరు చేసింది. 2023లో రోడ్డు నిర్మాణ పనులకు అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు జూలూరు నుంచి అల్లీనగర్, పెద్దగూడెం వరకు



రోడ్డు విస్తరించేందుకు రోడ్డంతా తవ్వారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులను అర్ధాంతరంగా వదిలేశారు. ఆ తర్వాత పలుకారణాలతో రోడ్డు పనులు ముందుకు సాగలేదు. అయితే ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు చేపట్టేలా ఒప్పించడంతో పనులు ముందుకుసాగాయి. ఇటీవల రోడ్డు పనులు పూర్తికావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## కిష్టాపురంలో వెంకటేశ్వర మెడికల్ అండ్ - జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం

మునుగోడు నవంబర్ 17 (నిజం న్యూస్): మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో నూతనంగా వెంకటేశ్వర మెడికల్%డ% జనరల్ స్టోర్ ప్రారంభోత్సవకార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బూజు నూరిమాధవరెడ్డి, ఎనుగుల ముత్యాలు, మేకల గోపాల్, సింగినేని బిక్షం, మునుకుంట భూపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...




## ట్రినిటీ హైస్కూల్‌లో కోటి దీపోత్సవం





చౌటుప్పల్,నవంబర్17(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న ట్రినిటీ హై స్కూల్ లో సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొని,కోటి దీపోత్సవం పూజా నిర్వహించారు.అనంతరం విద్యార్థుల చేత దీపం వెలిగించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ..కార్తీక మాసంలో సోమవారం రోజున జ్యోతి వెలిగించడం వలన మనసులో చెడు వదిలి మంచి ఉత్తేజం ఏర్పడుతుందని అన్నారు.అలాగే విద్యార్థులచే జ్యోతులు వెలిగించడం వలన విద్యార్థుల మనోవికాసం ఉత్తేజమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కృష్ణారావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి అంకితమైన కాంగ్రెస్ ప్రభుత్వం





### -ఎక్లాస్పూర్ గ్రామంలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మనాలి ఠాకూర్

రామగుండం నవంబర్ 17, (నిజం న్యూస్)రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలమేరకు,వారి సతీమణి మనాలి ఠాకూర్ ఎక్లాస్పూర్ గ్రామంలో..ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు.రామగుండం నియోజకవర్గంలో..రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా, తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు,వారి సతీమణి మనాలి ఠాకూర్ సోమవారం రోజున,కుక్కలగూడూరు గ్రామంలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో..గ్రామ రైతులు,ఐకేపీ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి..

### – జిల్లా మత్స్యశాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

రామగుండం నవంబర్ 17,( నిజం న్యూస్)నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని,జిల్లా మత్స్యశాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో.. తెలిపారు. 2025-26 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో..ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము అనగా, 2025-26 సంవత్సరానికి చేపపిల్లల సరఫరా నిమిత్తము %వ%-ప్రొక్యుర్మేంట్ ప్లాట్ ఫాం,తెలంగాణ ద్వారా..బిడ్లు ఆహ్వానించడం జరిగిందని అన్నారునవంబర్ 18 నుండి, బీడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ఫ్రీ బీడకు సంబందించిన మీటింగ్ అదనపు కలెక్టర్,స్థానిక సంస్థలు పెద్దపల్లి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చని ఆ ప్రకటనలో.. తెలిపారు.

## మా భూమి మాకే కేటాయించండి..





### - ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కోరిన దళిత కాలనీ వాసులు..

రామగుండం నవంబర్ 17, (నిజం న్యూస్)లింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో లెదర్ ఫ్యాక్టరీ కొరకు కేటాయించిన భూమిని సందర్శించడానికి వచ్చిన తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం ఇచ్చిన లింగాపూర్ గ్రామస్తులు.గత కొంతకాలం నుండి, లింగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో లెదర్ ఫ్యాక్టరీ నిర్మించాలని అనేక దళిత సంఘాలు ఎస్సీ,ఎస్టీ కమిషన్ నుంచి ఒత్తిడి తీసుకొచ్చి ఇటీవల కలెక్టర్ ఆదేశాలతో ఆ భూమిని కేటాయించినట్టు ప్రకటన చేశారు.కాగా ఈ విషయంపై లింగాపూర్ లోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు మరియు దళిత కాలనీకి చెందిన ప్రజలందరూ..అక్కడికి చేరుకొని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ని మరియు అడిషనల్ కలెక్టర్ ని ఇది గతంలో లింగాపూర్ ఎస్సీ కాలనీ కోసం కేటాయించిన భూమి అని,ఇక్కడ లెదర్ ఫ్యాక్టరీ పడడం వల్ల దళిత కాలనీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని అలాగే లింగాపూర్ ఓపెన్ కాస్ట్ వలన ముంపుకు గురైన ఎస్సీ కాలనీ పునరావాసం కింద ఇక్కడ భూమిని కేటాయించాలని,గత కొన్ని సంవత్సరాలుగా..పోరాటం చేస్తున్నామని,కాబట్టి ఆ భూమిలో ఏ ఇండస్ట్రీ గాని,చేపల చెరువు గాని, పెట్టవద్దని ఆ భూమిని మా ఇంటి స్థలాల కొరకే కేటాయించాలని కోరగా..దానికి సానుకూలంగా స్పందించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఈ విషయాన్ని కలెక్టర్ కి ఆదేశిస్తానని,వేరేచోట లెదర్ ఫ్యాక్టరీ కి భూమిని కేటాయించాలని చెప్తానని అన్నారు.దీనికి ఎస్సీ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.. నిమ్మరాజుల రవి,ఇరికిల్ల శంకరయ్య,కాసర్ల మల్లేష్, అర్సనపెల్లి శ్రీనివాస్, (లీడర్) కంపెల్లి చంద్రయ్య,ఇరికిల్ల శ్రావణ్ ,ఇరికిల్ల శ్రీనివాస్,గాలి ఎల్లయ్య,శివయ్య, తిరుపతి,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్,నవంబర్.17, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)గ్రీవెన్స్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు సోమవారం జిల్లా కలెక్టరేట్లోని ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,(స్థానిక సంస్థలు, రెవిన్యూ) అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె అనిల్ కుమార్ తో కలిసి ప్రజల వద్ద నుండి వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన తేజావత్ అశోక్ తనకు కురవి మండలం మోదుగులగూడెం పరిధిలోని 107/ఎ లో మూడు ఎకరాల భూమి కలదని అట్టి భూమికి లేఅవుట్ పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని ఇంతవరకు ఎటువంటి లేఅవుట్ నెంబర్ సమాచారం కాని ఇవ్వలేదని దయచేసి నా సమస్యను పరిష్కరించి త్వరగా పర్మిషన్ ఇప్పించగలరని కోరారు మహబూబాబాద్ పట్టణానికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్వేనెంబర్ 551 కింద బై నెంబర్లలో ఉన్న అసైన్ ల్యాండ్ ని 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి పట్టా పొంది వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని మాకు ఉన్నటువంటి భూమిని కేంద్రీయ విద్యాలయమునకు కేటాయించుటకు చూస్తున్నందున తమకు న్యాయం చేయాలని కోరారు గార్ల మండలం శేరిపురం గ్రామపంచాయతీ దుబ్బ తండా కు చెందిన లావణ్య కవిత 2019 సంవత్సరం నుండి 2024 వరకు వికలాంగుల పెన్షన్



తీసుకున్నానని తర్వాత ఇప్పుడు వికలాంగుల పెన్షన్ ఆగిపోయినదని... తాను మూర్ఛ వ్యాధి మానసిక వైద్యం తో సతమతమవుతున్నానని, అత్యంత నిరుపేద రాలినైన నేను ఒంటరిగా బతుకుతూ మా తల్లి గారి ఇంటి వద్ద జీవనం కొనసాగిస్తున్నానని నా పెన్షన్ తిరిగి ఇప్పించి కుటుంబ పోషణకు సహకరించాలని కోరారు ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం ( 97) దరఖాస్తులను సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్డిఏ మధుసూదన రాజు, డిహెచ్ఎస్ఓ మరియన్న, డి ఏ ఓ విజయనిర్మల, హౌసింగ్ పీడీ రాజయ్య, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశి రామ్, మెప్మా అధికారి విజయ, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, మైనింగ్ అధికారి కలెక్టరేట్ సూపర్డెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్ వివిధ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మావోయిస్టుకి కంటికి శస్త్ర చికిత్స చేయించిన కోటపల్లి పోలీస్



### - పోరు వద్దు!!-ఊరు ముద్దు!! - ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!!- జనజీవన స్రవంతిలో కలవండి!!

రామగుండం నవంబర్ 17,( నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనరేట్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారేపల్లి గ్రామానికి చెందిన ఆత్రం లచ్చన్న,భార్యతో కలిసి గత కొన్ని నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని లొంగిపోయినాడు.మాజీ మావోయిస్టు కు పోలీస్ శాఖ తరుపున ఎల్లప్పుడూ అందుబాటులో..ఉంటూ ఎలాంటి సహాయం,సమస్య ఉన్న అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ ఆత్రం లచ్చన్న కు కంటి చికిత్స ను మంచిర్యాల లోని పవన్ ఆప్టికల్స్ ద్వారా ఉచితంగా కంటి చికిత్స చేయించడం జరిగింది.




## ప్రజవానికి వచ్చిన దరఖాస్తు లకు సత్వర పరిష్కారం చూపండి -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం)నవంబర్ 17: భూపాలపల్లి జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి సోమవారం ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి తీసుకోవాలి





**-ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం తరగతులు**

**- పట్టించుకోని ఉన్నతాధికారులు**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్**

మహబూబాబాద్,నవంబర్,17,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)మహబుబాబాద్ జిల్లా లోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం సెలవురోజు తరగతులు నిర్వహిస్తూ ర్యాంకుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి.తరగతులు బహిష్కరించి పాఠశాల ఎదుట నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ర్యాంకుల పేరుతో విద్యార్థులను మానసిక వత్తుల గురి చేస్తున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియమ నిబంధనలకు నిరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ పట్టణ కార్యదర్శి చెలువురి వికాస్ సాయికుమార్ ప్రకాష్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డి ఎం-హెచ్ వో డాక్టర్ ప్రకాష్ ఖానాపూర్ పీహెచ్ సి-మంగళవారిపేట సబ్‌సెంటర్ సందర్శన





**-న్యుమోనియా నివారణపై అవగాహన: సాన్స్ కార్యక్రమాన్ని వివరించిన డిప్యూటి డి ఎం%డ%హెచ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 17(నిజం న్యూస్ )ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు మంగళవారిపేట సబ్‌సెంటర్‌ను డిప్యూటి డి ఎం%డ%హెచ్ డాక్టర్ ప్రకాష్ సందర్శించారు. సబ్‌సెంటర్లలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, మాతా%-%శిశు సంరక్షణ, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్సీడీ స్క్రీనింగ్ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాన్స్ (%వాశీఎఖుశ్రీ ాాఖుతీవఅవంం ఖఅఎ ాాష్ఱశీఅ ాశీ చీవబ్‌తీఖుశ్రీఱఓవ ్రాఅవబఎశీఅఖు%) కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఐదేళ్లలోపు పిల్లల్లో న్యుమోనియా వల్ల కలిగే అనారోగ్యం మరియు మరణాలను తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, నవంబర్ 12 నుండి ఫిబ్రవరి వరకు ఈ ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ చలి తీవ్రత కారణంగా పిల్లలు, వృద్ధులకు జలుబు, దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలకు వెచ్చని దుస్తులు వేయించడం, గదుల్లో వేడిమి ఉంచడం, టీకాలు సకాలంలో వేయించుకోవడం వంటి సూచనలు చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్లు దామోదర్ రెడ్డి, దేవిక, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి, నర్సింగ్ ఆఫీసర్ సబిత, హెల్త్ అసిస్టెంట్లు గొడిశాల భాస్కర్, మోక్షమేరి, ప్రతిభ, భార్గవి, ఆశా కార్యకర్తలు భవాని, రమా, సునీత, అనిత, సుజాత, రఫీనా పాల్గొన్నారు.

# ఖాకీ కర్తవ్యం...డయాల్ 100 కాల్ కి సత్వర స్పందన...





రామగుండం నవంబర్ 17,( నిజం న్యూస్) ఆపదలో ఉన్న వ్యక్తి ని ఆదుకొన్న బ్లూ క్లోట్స్ సిబ్బంది రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏన్టీపీసీపోలీస్ స్టేషన్ పరిధి ఏన్టీపీసీ-ఎస్ బి ఐ బ్యాంక్ వద్ద రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని గమనించిన,ప్రజలు 100కు ఫోన్ చేయగా,వెంటనే స్పందించిన బ్లూ క్లోట్స్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ నవీన్ రావు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన బాధితుడిని తక్షణమే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు.కష్టసమయం,ఆపదలో ఒక వ్యక్తి ఉన్నాడు అని ప్రజలు డయాల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వగా బ్లూ క్లోట్స్ కానిస్టేబుల్ చూపిన సత్వర స్పందన,ప్రజల రక్షణకై ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో..ఉంటుంది అనే నమ్మకం,భరోసా, సేవాభావాన్ని అక్కడి ప్రజలు ప్రశంసించారు. పోలీస్ కానిస్టేబుల్ నవీన్ ని ఎస్ ఐ ఉదయ్ కిరణ్, అధికారులు అభినందించారు.

# గోర్ సేన రాష్ట్ర కోశాధికారిగా బిచ్చు చౌహాన్





స్టేట్ బ్యూరో నవంబర్ 17 (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర గోర్ సేన రాష్ట్ర కోశాధికారిగా బిచ్చు చౌహాన్ ను ఎన్నుకున్నట్లు జాతీయ గోర్ సేన అధ్యక్షులు సందేశ్ చౌహన్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు, ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు బాధ్యతలను అధికారికంగా అందజేశారు. తెలంగాణలో బంజారా సాంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక విలువలు మరింత బలపడేందుకు తన వంతు కృషిని నిర్విరామంగా కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బంజారా సమాజానికి అందే ప్రభుత్వ పథకాలు, హక్కులు, సాంఘిక%-%ఆర్థిక అవకాశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర మొత్తం తిరుగుతూ చైతన్య స్ఫూర్తిని నింపుతానని హామీ ఇచ్చారు. బంజారా సంస్కృతి అనేది మన గౌరవం, యువతకు నిజమైన చరిత్ర తెలుసుకునేలా, పెద్దలు పరిరక్షిస్తున్న సంప్రదాయాలు తరతరాలకు అందేలా సమన్వయం చేస్తాన్నాని , అదే విధంగా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించేందుకు తమ సంస్థ చేపట్టే కార్యక్రమాల్లో తాను ముందుండి పనిచేస్తానని, బంజారా సమాజ ఐక్యతను బలపరిచే దిశగా సమగ్ర ప్రణాళికలు అమలులోకి తీసుకువస్తానని తెలిపారు. ఈ ఈ సందర్భంగా మా ఎన్నికల సహకరించిన రాష్ట్ర గోర్ సేన అధ్యక్షులు జగన్ నాయక్, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# అధికారులందరు బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 17: భూపాలపల్లి జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం బయోమెట్రిక్ హాజరు నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా బయోమెట్రిక్ హాజరు నమోదు తప్పనిసరి చేస్తూ, బయోమెట్రిక్ హాజరు పరిశీలన ఆధారంగా మాత్రమే వేతనాలు చెల్లించే విధానం అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. హాజరులో నిర్లక్ష్యం కనిపించినట్లయితే సంబంధిత శాఖాధికారులు బాధ్యత వహించాల్సి ఉ ంటుందని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమయ పాలన పాటిస్తూ బయోమెట్రిక్ హాజరు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పేదలకు పంపిణీ చేయాలి.





**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దొనుక దర్గయ్య.**

**- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని 4వ కు చేరిన రిలే దీక్షలు.**

తొర్రూరు నవంబర్ 16 (నిజం చెప్పుతాం)తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మాణాలు పూర్తయి నాలుగు సంవత్సరాలు అవుతున్న గత ప్రభుత్వం పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించడంతోనే చిత్తుచిత్తుగా ఓడించి ప్రస్తుత ప్రభుత్వాన్ని గెలిపిస్తే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికి వాటిని చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని తక్షణమే ఎదురులేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూరు మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర 4వరోజు రిలే దీక్షలకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల కమిటీ లు సంఘీభావం ప్రకటించారు. నాల్గవ రోజు దీక్షలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దర్గయ్య రిలే దీక్షల కూర్చుంటున్న ఇల్లు లేని నిరుపేదలకు మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన రిలే దీక్షలను ఉద్దేశించి దర్గయ్య మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా పేదలు ఓట్లు వేసి గెలిపించారని, పేదలు ఓట్లేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం మర్చిపోవడం దురదృష్టకరమన్నారు. ఓట్లు వేసేదాకా ఓటు మల్లన్న ఓట్లు అయిపోయినాక బోడి మల్లన్న అన్న చందంగా మన పాలకుర్తి ఎమ్మెల్యే తీరు ఉందని ఎద్దేవా చేశారు. తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన పేదలకు ఇండ్లు పంచి తన సవిల్ చిద్ధశుద్ధిని చాటుకోవాలని వారు సందర్భంగా సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి పేదల ఆదరాభిమానాలు పొందాలని వారు అన్నారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే సంబంధిత అధికారులు దీక్ష శిబిరం దగ్గరికి వచ్చి ఒక స్పష్టమైన హామీ ఇచ్చి, పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంపిణీ చేయకపోతే పేదలు తిరగబడే రోజులు వస్తాయని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రిలే దీక్షలను ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి నిమ్మరసం ఇచ్చి విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ, వరలక్ష్మి, శ్రీలత, రాధా, వసంత, గద్దల మంజుల, కల్లూరి భవాని, ధర్మయ్య, కృష్ణ, నరేష్, రేవూరి శ్రీను, భరత్, ధస్తరి బాగ్య, మోతె చైతన్య, శారద, నర్కుటి సమ్మక్క, రుక్కమ్మ, ఇల్లు లేని నిరుపేద మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పునాదులను ఖుని చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

**- రాష్ట్ర ప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి**

**- సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్**



మహబూబాబాద్,నవంబర్,17,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ )సోమవారం,మహబూబాబాద్ పట్టణంలోని మల్లు స్వరాజ్యం నగర్ లో సిపిఎం శాఖ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిగా పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ, దేశంలో ఉన్న సమస్యలు చర్చకు రాకుండా మతం పేరుతో యువతరం పక్కదారి పట్టించడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు కృషి చేస్తున్నాయని విమర్శించారు, నేటి యువత పాలకులపై ఉద్యమించాలని సూచించారు, మనదేశంలో ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరుగుతున్నాయి, దేశ ప్రజలకు ఒకే రకమైన విద్య, వైద్యం అందించడమే కమ్యూనిస్టుల లక్ష్యంమన్నారు, కులం, మతం, ప్రాంతం అనే బేధాలు లేకుండా రాష్ట్ర ప్రజలను పరిపాలిస్తున్న ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమేనని గుర్తు చేశారు, కేంద్ర ప్రభుత్వం అంబానీలు, ఆదానలకు దేశాన్ని దోచిపెడుతుందని మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెబితే రాష్ట్ర ప్రజలందరూ నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, మహబూబాబాద్ పట్టణంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసులు, ప్రజలు, లబ్దిదారులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాస్తారోకో ధర్నాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్సులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎస్ సి. వృక్షశాస్త్రంలో స్పాట్ అడ్మిషన్

జడ్చర్ల నవంబర్ 17, (నిజం చెపుతాం) స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, వృక్షశాస్త్ర విభాగంలో పీజీ ప్రథమ సంవత్సరం లో సాప్ట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందుటకు దరఖాస్తు లను ఈ నెల18 నుండి 21 వరకు స్వీకరిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య ఒక ప్రకటన లో తెలిపారు. వృక్షశాస్త్రం విభాగాధిపతి డా. డి. నర్మద మాట్లాడుతూ మొదటి సంవత్సరం లో ప్రవేశం చెందుటకు డిగ్రీ లో వృక్షశాస్త్రం చదివి ఉండాలని, కనీసం 55% మార్కులు పొంది వుండాలని తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాల వృక్షశాస్త్రం విభాగంలో సంప్రదించవచ్చని తెలిపారు. సంవత్సరానికి రూ. 32600/- చెల్లించవలసి ఉందని పేర్కొన్నారు. దీనికి సి పి జి ఈ టి ప్రవేశ పరీక్ష రాసిన వారు అలాగే రాయని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వివరాలకు 9963536233 నెంబర్ కి ఫోన్ చేయగలరని తెలిపారు.

## ఆర్టీఏ అధికారుల వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్స్ తనిఖీలు

తొర్రూరు నవంబర్ 17(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఆర్టీఏ శాఖ అధికారులు అకస్మాత్తుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో పలువురు వాహనదారుల పత్రాలను ఆర్టీఏ వెంకట్ రెడ్డి పరిశీలించారు. తోరూర్ పట్టణ శివారు ఖమ్మం వరంగల్ రహదారిపై ప్రధానంగా అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీలు, ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, పక్కా పత్రాలు లేని రవాణా వాహనాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.తనిఖీల్లో వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, అనుమతిపత్రం, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వివరాలను అధికారులు పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు చలాన్లు జారీ చేసి, కొన్నింటిని నిలిపివేసినట్లు సమాచారం.అధికారులు మాట్లాడుతూ



రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని తెలిపారు. రవాణా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్17 (నిజం చెపుతాం) చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు లో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు నిత్య అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. 8వ రోజైన సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బంధారపు శివగౌడ్-నాగలక్ష్మి దంపతుల ద్వితీయ కుమార్తె అనాన్య పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగోని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందొజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్, బందరపు శివ గౌడ్,చెరుకు





చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్ ఉషగుల శ్రీశైలం గౌడ్, కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో ఘనంగా విద్యార్థుల అంతర్జాతీయ దినోత్సవం





**- విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి**

**- ప్రిన్సిపల్ టి.విజిత**

చౌటుప్పల్,నవంబర్17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో సోమవారం అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి.విజిత విద్యార్థులను ఉద్దేశిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా విద్యార్థులతో వారి అనుభవాలను వ్యక్తపరుస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర విశిష్టమైందని కొనియాడారు.అనంతరం విద్యార్థినిలచే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు డ్యాన్స్ ప్రోగ్రాములు నిర్వహించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రం వద్ద గుంతలో పడి మృతి చెందిన చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలి!!

**- బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ - భూక్యా జాన్సన్ నాయక్**

జన్నారం,నవంబర్ 17,(నిజం చెపుతాం న్యూస్)ఇటీవల పెంబి మండలం వేణునగర్ గ్రామంలో గుంతలో పడి దుర్మరణం చెందిన ఐదేళ్ల చిన్నారి ఆత్రం పుష్ప కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అధికారులు,అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యమే ఈ ఘటనకు ప్రధాన కారణమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.స్కూల్ సమయాలలో చిన్నారులు ఎక్కడ ఉన్నారో పట్టించుకోకుండా ఉండటం వల్లే చిన్నారి పుష్ప గుంతలో పడి మృతిచెందిన విషాదకర పరిస్థితి నెలకొన్నదన్నారు.ఘటన జరిగి ఇన్ని రోజులు గడిచినా,బాధిత కుటుంబం అధికారుల వద్ద ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా స్పందన లేకపోవడం మరింత బాధాకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు చిన్నారి పుష్ప మరణంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలకై గ్రీవెన్స్

తలమడుగు నవంబర్ 17( నిజం చెపుతాం ప్రతినిధి ) : విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకొని సత్వరం పరిష్కరించేందుకే గ్రీవెన్స్‌లు నిర్వహించడం జరుగుతుంది అని ఏమైనా విద్యుత్ పరమైన సమస్యలు ఉంటే ఎన్‌పీడీసీఎల్ నిజామాబాద్ విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్-2) తెలపలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు మంగళవారం రోజున తలమడుగు మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్ర%శీ% లో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు వినియోగదారుల సమస్యల పరిష్కారం వేదిక నిర్వహించబడుతుంది అని అందువల్ల తా%శీ%సి తలమడుగు మరియు భీమపూర్ మండల వినియోగదారులు సమస్యల పరిష్కారం కొరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు

## పలు కుటుంబాలను పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 17,(నిజం చెపుతాం న్యూస్) కడం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు లక్కవత్తుల రాజు కాలుకి శస్త్ర చికిత్స చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ రాజుని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లింగాపూర్ గ్రామానికి చెందిన దానవేని బుచ్చన్న మరియు దానవేని మల్లేష్ వారి అమ్మ ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి సానుభూతి ని వ్యక్తం చేశారు.కడం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాపూర్ గ్రామ వాస్తవ్యులు నాగేష్ ఇటీవల కంటి శస్త్ర చికిత్స వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని వారిని పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,లింగాపూర్ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు,మండల పార్టీ సీనియర్ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ కి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం లో పాల్గొన్న- బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతరెడ్డి

నేరడిగొండ నవంబర్ 17(నిజం న్యూస్, రిపోర్టర్ ):హైదరాబాద్ గాంధీభవన్ లో ఓట్ చోరికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, ఆదిలాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఓట్లు దోచుకునే బీజేపీ దానికి వత్తాసు పలికే ఎన్నికల కమిషన్ కుట్రలకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్



నాయకులందరు తమ స్వరం వినిపించాలని ఓట్ చోరికి వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు.

## గొడుగుమాలే భీమన్న దేవుడి నూతన గజాల మహోత్సవం ఘనంగా నిర్వహణ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)బంగల్ పేట్ వాస్తవ్యులు కీర్తిశేషులు పాతర్ల ధర్మన్న కుటుంబీకులు తమ ఇంటి దైవమైన ముదిరాజుల ఆరాధ్య దైవం భీమన్న దేవుడికి నూతన గజాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు కొండల అవతల అడవి మార్గంలో వెలిసిన భీమన్న దేవుడు కోరికలు తీర్చే ఆరాధ్య దైవంగా పేరుపొందాడు. గత వందల సంవత్సరాలుగా ఈ కుటుంబం భీమన్న దేవుడి పూజారులుగా సేవలందిస్తూ వస్తోంది.పాత గజాల స్థానంలో కొత్త గజాలని ప్రతిష్ఠించేందుకు కుటుంబ సభ్యులు బంగల్ పేట్ నుండి పాదయాత్రగా బయల్దేరి తాతయ్యగుడి అడవి మార్గం దాటి మూడు గుట్టల పైభాగంలో ఉన్న గుడికి చేరుకున్నారు.





గంగానీటి అభిషేకం, బోనం వంట, ప్రత్యేక పూజలు, తప్పెట్లు%-%తాళాలు%-%వాయిద్యాలతో అంగరంగ వైభవంగా వేడుకలు జరిపారు. ఈ దేవస్థానానికి కాలినడకతోనే చేరాల్సి ఉండటం, పాదరక్షలు కూడా ధరించకూడదనే ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది.ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులే ప్రత్యేక పూజలు నిర్వహించే ఈ దేవాలయం వద్ద గొడుగుమాలే భీమన్న దేవుడిని దర్శించుకునేందుకు ఎన్నో ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు. భీమన్న దేవుడిపై కుటుంబం కలిగిన భక్తి, శ్రద్ధ, సంప్రదాయాల పరిరక్షణ ఈ మహోత్సవం ద్వారా మరోసారి స్పష్టమైంది.

## ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**- జిల్లా ఉపాధ్యక్షులు మందుల రమేష్**



నేరడిగొండ నవంబర్ 17 (నిజం న్యూస్, రిపోర్టర్): ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని ముదిరాజ్ సంఘం నేతలు పలువురు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండలంలోని కుమారి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులు మందుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అఖిలభారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర శివయ్య తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను మత్స్యకారులుగా గుర్తించాలని ఇప్పటికే అనేక పోరాటాలు చేయడం ఫలితంగా జీవో నెంబర్ 6 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని దాని ప్రకారం చెరువులు ఉన్న ప్రతి చోట ముదిరాజులకు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరీక్షలు లేకుండా మత్స్యకార సొసైటీలో ముదిరాజులకు సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామనవేని శ్రీనివాస్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. అంతకుముందు గుడియాత్నూర్ మండల లోని ముత్తునూరు గ్రామంలో గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐల్వాడ్ పాండురంగ శ్రీరామ్ మాధవ్ సత్యవన్ గోవింద్ గోకుల్ అభిజిత్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బాల్య వివాహాలపై మరియు చైల్డ్ రైట్స్ పై అవగాహన సదస్సు






నేరడిగొండ నవంబర్ 17 (నిజం న్యూస్,పత్రిక రిపోర్టర్ ): ఈరోజు బజార్హత్నూర్ మండలంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బాల్య వివాహాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ , డి హెచ్ ఈ డబ్లూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగుల-వయోవృద్ధుల సంక్షేమ శాఖ, బేటీ బచావో బేటీ పదావో ప్రొగ్రాం లో భాగంగా బాల్య వివాహ అవగాహన సదస్సుకార్యక్రమాన్ని , బజార్హత్నూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మరియు కే జి బి వి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహ చట్టం, బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించి తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్న పిల్లలు, బడి మానేసిన పిల్లలు, వివక్ష కు వేధింపులకు గురవుతున్న బాలలు, అక్రమ రవాణా,బడిలో కఠిన శిక్షలు, ఇలా ఏ రకమైన సమస్య ఉన్న 1098చైల్డ్ హెల్ప్ లైన్ ని సంప్రదించాలని చెప్పారు. అలాగే అత్యవసర నెంబర్ లు 100, 181 నంబర్ల గురించి అవగాహనా కల్పించారు. బాల్యవివాహ నిషేధ చట్టం అమలులో ఉందని, బాల్యవివాహం నిర్వహించినా లేదా సహకరించినా రూ. లక్ష వరకు జరిమానా, 2సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. . అలాగే విద్యార్థులతో చైల్డ్ రైట్స్ గురించి తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్ధమానుకోటలో ఇఫ్కో -వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన

నాగారం నవంబర్ 17.నిజం చెపుతాం...నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో సోమవారం ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ వాడిన రైతు ఇంద్రసేనరెడ్డి మిర్చి పంటలో క్షేత్ర సందర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్చి సాగు చేసే రైతులు నానో డిఏపీ నానో యూరియా వాడిన మిర్చి పంట ఫలితాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు ఇట్టి కార్యక్రమంలో నానో యూరియా మరియు నానో డిఏపి యొక్క ఉపయోగాలను రైతు సోదరులకు కంపెనీ ప్రతినిధులు వివరించడం జరిగింది.ఇఫ్కో సంస్థ అందిస్తున్న ఉచిత ప్రమాద బీమా సౌకర్య సంకటహరణ బీమా యోజన పథకం ( ఉచిత ప్రమాద భీమా) ప్రయోజనాలను రైతు సోదరులకు వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నాగారం మండల




వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ మాట్లాడుతూ, సుస్థిర వ్యవసాయ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ కోసం రైతులు తప్పనిసరిగా నానో ఎరువులను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మ్యానేజర్ వెంకటేష్ గారు, రైతులు, డిలర్లు పాల్గొన్నరుజి

# కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమి పూజ చేసారు. రూ. 8.10 కోట్లతో 5.38 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుకు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఆఫీస్ సెక్రటరీ రాచకొండ సాగర్, ట్రెజరర్ అల్లం భాస్కర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, నాయకులు తాజామాజీ కౌన్సిలర్లు సాదం అరవింద్, బిట్లింగ్ నవీన్,



నరేందర్, శంకర్ పతి, శ్రీరామోజు నరేష్, జప ప్రసాద్, జుట్టు దినేష్, సాత్విక్, రంజిత్, గంజి రాజు, సుంకరి రాజేష్, బంటి, ఈర్ల విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం





నేరేడుచర్ల, నవంబర్ 17/నిజం చెపుతాం న్యూస్:హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం చివరి రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేసినవారు గున్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి, ధర్మపత్ని రాధిక, కుమారుడు జస్వంత్ రెడ్డి, తల్లి సోమమ్మ చారి కుటుంబ సభ్యులకుఅయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కౌణతం కృష్ణారెడ్డి గురు స్వామి ఎలిశెట్టి శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు న్నెం దుర్గారావు, యారవ సురేష్, తిరుపతిరావు, సంతోష్ రెడ్డి, మంగళగిరి సాయి, మహేష్, సతీష్, హరి, ఎల్లయ్య,రాముగౌడ్, భరత్, గోపి, బాలేన సైదయ్య దేవులపల్లి శంకరాచారి శ్రీనివాసరావు అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరీక్షించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు.



ప్రజావాణి కార్యక్రమం అనంతరం, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్, అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బక్కయ్య గూడెం గ్రామ రేషన్ షాప్ లో - నారిసరకం సన్న బియ్యం

**- లబ్దిదారుల ఆందోళన**

నేరేడుచర్ల, నవంబర్ 17/నిజం చెపుతాం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ అబాసుపాలవుతుంది. ప్రభుత్వ లక్ష్యం మందిదైనప్పటికి రేషన్ దుకాణాలకు బియ్యం పంపిణీ చేసే గుత్తేదారుల కక్కుర్తి, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నాణ్యమైన బియ్యం సరఫరా చెయ్యడం లేదు. మొత్తం పురుగుల, బూజు పట్టిన బియ్యం రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు 50 కేజీల బస్తాలో రెండు మూడు కిలోలు తక్కువగా వస్తున్నాయి. వచ్చిన సన్న బియ్యంను డీలర్లు తెల్లరేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నారు. వాటిని తీసుకొన్న ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బక్కయ్యగూడెం రేషన్ దుకాణానికి నవంబర్ నెలలో సరఫరా అయిన బియ్యం భస్త్రాలలో చాలా వరకు నాణ్యత లేకుండా పురుగులు, బూజు పట్టి కనిపించాయని లబ్దిదారులు వాపోతున్నారు. ఆకలిని తీర్చుకోవడం కోసం బియ్యం తీసుకోని వెళ్తున్న లబ్దిదారులు వాటిని చూసి డీలర్లపైన గొడవకు దిగుతున్నారు. గ్రామానికి చెందిన శానం సాయినాద్ శనివారం రేషన్ బియ్యం తీసుకోగా మొత్తం పురుగులు పట్టిన బియ్యం వచ్చాయి. దీంతో చేసేది ఏమి లేక మరో బియ్యం భస్త్రా తీసి చూస్తే అదే పరిస్థితి. నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ఎన్నిసార్లు డీలర్లు దృష్టికి తీసుకవెళ్లి ఫలితంలేదు. చేసేది ఏమిలేక ప్రభుత్వ నుంచి సరఫరా చేస్తున్న సన్న బియ్యంనే పంపిణీ చేస్తున్నారు. ఈ విధంగా నాసిరకం బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా కావడంతో ప్రజలకు రేషన్ వ్యవస్థపైనే నమ్మకం సన్నగిల్లుతుంది. ఇప్పటికైన అధికారులు స్పంధించి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేసే విధంగా చూడాలని లబ్దిదారులు, గ్రామస్థులు కోరుతున్నారు.తక్కువ తూకం, నాణ్యతలోపం :రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం భస్త్రాలు నాణ్యత లోపంతో పాటు ప్రతి 50 కేజీల భస్తాలో రెండు, మూడు కేజీలు తక్కువ తూకం వస్తున్నాయి. ఈవిషయాన్ని రేషన్ డీలర్లు అధికారుల దృష్టికి తీసుకవెళ్లిన సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. దీనికి తోడు సన్న బియ్యం నాసిరకంగా వస్తున్నాయి. ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయాలని హెచ్చరికలు జారీచేస్తున్నప్పటికి గుత్తేదారులు మాత్రం వారి ఆదేశాలను మాత్రం పట్టించుకోవడం లేదు. 1) వచ్చిన బియ్యం సరఫరా చేస్తున్నాం ! ఈ విషయంపై డీలర్ కోణ సత్యంను వివరణ కోరగా ప్రభుత్వం నుంచి సన్నబియ్యంను మీము ప్రజలకు అందిస్తున్నాం. నవంబర్ నెలలో వచ్చిన బియ్యంలో చాలా వరకు ఇలాంటి బియ్యంబస్తాలు వచ్చాయి. మావద్ద ఏలాంటి తప్పు జరగలేదని తెలిపారు. 2) నాణ్యమైన బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి రేషన్ దుకాణాలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. అదే విధంగా కొన్ని భస్తాలు తూకాల్లో తేడా వస్తున్నాయని రేషన్ డీలర్లు నా దృష్టికి కూడా తీసుకవచ్చారని, ఆవిషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి ఇలాంటి సమస్య తలెత్తకుండా చూస్తానని నేరేడుచర్ల





# వాగులో పడి ఎద్దు మృతి

తలమడుగు నవంబర్ 17( నిజం చెపుతాం ప్రతినిధి ) : దేవాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎల్లూరి సుధాకర్ రెడ్డి ఎద్దు ప్రమాద వశత్తు వాగులో పడి మృతి చెందింది రైతు తెలిపారు రైతు తెలిపిన వివరాలు ప్రకారం ఎద్దు మేత మెస్తుండగా చేను పక్కన గల వాగులో అనుకోకుండా పడి మృతి చెందింది అని తన వ్యవసాయనికి ఆసరా గా నిలిచినా ఎద్దు మృతి చెందడం తో రైతు కన్నీటి పర్యంతం అయ్యారు చనిపోయిన ఎద్దు విలువ సుమారు 75 వేల వరకు ఉంటుంది అని తెలిపారు తమను అధికారులే ఆదుకోవాలని వేడుకున్నారు



# దేశ ఐక్యతకు ప్రతీక సర్ధార్ వల్లభాయ్ పటేల్

**- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియం లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్ధార్ దేశ ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు. స్వాతంత్ర్యం నాటికి విచ్చనంగా ఉన్న భారత దేశ సుమారు 560 పైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత సర్ధార్ పటేల్ గారిదన్నారు. గత పాలకులు ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా కప్పిపుచ్చారన్నారు. నిజాం రజాకర్ల అరాచక పాలన నుండి విముక్తి కలిగించి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన వల్లభాయ్ పటేల్ చరిత్రను నేటి సమాజం ఎప్పకి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, చిన్నారెడ్డి, విలాస్, ఆర్డీవో రత్నా కళ్యాణి, తో పాటు జిల్లా బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ , సుంకరి సాయి బీజేపీ పట్టణ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కార్తీక మాసం చివరి సోమవారం దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం

కోదాడ, నవంబర్ 17 ( నిజం చెపుతాం) కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కోదాడ పట్టణంలోని దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, రంగన్న స్వామి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు జ్యోతులు వెలిగించి, దీపారాధన చేసి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్న ఆలయంలో దేవాలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# సోమవారం సోమప్ప, శివాలయం లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్న భక్తులు



**- కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు ,**

నేరేడుచర్ల, నవంబర్ 17/నిజం చెపుతాం న్యూస్:శివునికి అత్యంత ఇష్టమైన కార్తీక మాసంను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండలంలోని అతి పూరాతణమైన సోమప్ప సోమేశ్వర ఆలయం, దిర్శించర్ల, నేరేడుచర్ల శివాలయాలలో భక్తులు కిక్కిరిసిపోయారు. మహిళలు తెల్లవారుజామునే తలంటు స్నానమాచరించి ఆలయాలకు చేరుకోని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శ్రీనివాస శాస్త్రీ, పణికుమార్ శర్మ, ఉగ్రదండి శివప్రసాద్ శర్మలు స్వామివారిని ప్రత్యేకంగా అలకరించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకోని పులకంచిపోయారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా ఆలయ కమిటీ అన్నీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# తనిఖీల సమయంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నాగారం నవంబర్ 17. నిజం చెపుతాం వాహనాలు తనిఖీ చేసే సమయంలో పోలీస్ లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్ పి నరసింహ అన్నారు.ఇటీవలే నాగారం పోలీస్ స్టేషన్ పరిధి లోని సూర్యాపేట జనగామ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కమలాకర్ కారు ఢీ కొని మరణించగా సోమవారం ఘటన స్థలాన్నీ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పోలీసు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనిఖీలు నిర్వహించే చోట బారికెడ్స్ ఎక్కువ లైటింగ్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఆయన వెంట డిఎస్పీ



ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రోడ్ సేఫ్టీ సిబ్బంది తదితరులు ఉన్నారు

# గ్రీన్ డే రోజుకలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన పాలకూరి బాబు

హుజూర్ నగర్ నవంబర్ 17 నిజం చెప్పుతాం న్యూస్ హుజూర్నగర్ ఇందిరా సెంటర్ కోదాడ మిర్యాలగూడ ఎక్స్ రోడ్లో మిర్యాలగూడ రోడ్డు వైపు ఉన్న డివైడర్ హుజూర్నగర్ నుంచి కోదాడ పోయే రోడ్డుకి అడ్డంగా ఉండటం వల్ల మిర్యాలగూడ నుంచి వచ్చే వాహనాలు కోదాడ నుంచి వచ్చే వాహనాలు హుజూర్నగర్ లోకల్ నుంచి పోయే వాహనాలు ఇంటర్నల్ రోడ్ నుంచి పోయే వాహనాలు మొత్తం ఒకే చోట కలవడం వల్ల వాహనదారులకి ఇబ్బందులు కలిగి యాక్సిడెంట్లు జరిగా



అవకాశాలున్నాయి గతంలో కొన్ని ఆక్సిడెంట్లు కూడా జరిగినాయి దీనివల్ల పట్టణ ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే మిర్యాలగూడ రోడ్డు వైపు ఉన్న డివైడర్ను వెనకకు తగ్గించడానికి గ్రీవెన్స్ డే రోజున జిల్లా కలెక్టర్కు కమ్యూనిస్టు పార్టీ నాయకులు సామాజిక కార్యకర్త అయిన పాలకూరి బాబు కలెక్టర్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది దీని వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను సాల్వ్ చేయవలసిందిగా కోరినారు వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఈ సమస్యను పరిష్కారం చేయమని హుజూర్నగర్ ఆర్డిఓ కి తెలియజేయడం జరిగింది కలెక్టర్ ను కలిసిన దాంట్లో పాలకూరి బాబు తో పాటు దేవి శెట్టి రామ్మూర్తి సోమ గాని రామన్న పాలకూరి బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన

**- ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య**

హుజూర్నగర్ మండలం నవంబర్ 17 నిజం చెపూతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం కరక్కాల గూడెం లో గల ప్రభుత్వ పాఠశాల యందు జరిగిన కార్యక్రమంలో మండల విద్య అధికారి సైదా నాయక్ మాట్లాడుతూ పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరు అంజయ్య ఎగ్జామ్ ఫీజు చెల్లించినారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు చేయూతనందించిన అంజయ్య గారి దాతృత్వాన్ని అభినందించారు వారికి శాలువా కప్పి సన్మానించినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు ఆర్ శ్రీనివాసరావు మరియు రాష్ట్ర కార్యదర్శి



అంకిత వెంకటేశ్వర్లు ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహారావు ఆర్థిక కార్యదర్శి జయరాం విద్యార్థులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భద్రాచలం నవంబర్ 17 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:చర్ల మండలం, కలివేరు గ్రామంలో మరియు చర్ల కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంనందుఅన్నప్రసాదకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలకుఅన్నప్రసాదంవడ్డించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# నవ శకం ఆధ్వర్యంలో, వివిధ వృద్ధాశ్రమాలకు దుప్పట్ల పంపిణీ

మధిర అక్టోబర్ 17 నిజం చెపుతాం మధిర పట్టణంలో వివిద వృద్ధ ఆశ్రమాల్లో మానవత్వం చాటుకున్న నవశకం సేవ సొసైటీ, వారి ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు, చలికాలం కావడం తో , సోమవారం దుప్పట్లు పంపిని చేయడం జరిగింది, ,ఆదరణ ఫౌండేషన్ ,ఆర్కే ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు,వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవతరం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, మధిర నవ శకం, ఇన్చార్జ్ మోదుగు కిరణ్, సతీమణి మోదుగు స్పందన,కొమ్ము శ్రీను, కోట జయరాజు, పోలే,సుధాకర్, వేము రాములు, గుండ్ల రత్నబాబు,,వేల్పుల పవన్, మాగి ముఖేష్, ఇరుగు పుల్లారావు, అమ్మ శ్యామ్,ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ, ఆదరణ సేవ, ఫౌండేషన్ చైర్మన్ ,నిస్సిహరిని, తదితరులు పాల్గొన్నారు



# పి.డి.ఎస్.యు 23వ జిల్లా మహాసభలు ఘనంగా ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : మణుగూరు నవంబర్ 17 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో పి.డి.ఎస్.యు (ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్) 23వ జిల్లా మహాసభల సందర్భంగా విద్యార్థి ఐక్యాన్ని ప్రతిబింబించేలా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన రహదారులపై విద్యార్థినీ%-%విద్యార్థులు నినాదాలతో ఊరేగి మహాసభలకు విశేష స్పందన లభించింది. ఈ ర్యాలీలో పి.డి.ఎస్.యు రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు, జిల్లా నాయకులు, స్థానిక పదాధికారులు పాల్గొని విద్యార్థుల్లో చైతన్యం నింపేలా ప్రసంగించారు. ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి, విద్యార్థి సంక్షేమం, ఫీజుల నియంత్రణ తదితర అంశాలపై మాట్లాడారు. మహాసభల నేపథ్యంలో జరిగిన ఈ భారీ ర్యాలీ మణుగూరులో కొద్ది సేపు ఉత్సాహ వాతావరణం నెలకొల్పింది. విద్యార్థుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.



# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప






## భద్రాద్రి హరిహర క్షేత్రంలో వైభవోపేతంగా మహాపడిపూజ.

భద్రాచలం నవంబర్ 17(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రాతఃకాల సేవతో ప్రారంభమైన కార్యక్రమాలతో నిన్న ఈ సంవత్సరపు మండల పూజల మొదటి పదునెట్టాంబడి మహాపడిపూజ సందర్భంగా చిన్నాల సత్యనారాయణ పరివారం వారి సౌజన్యం తో తెల్లవారుజామునే ఆలయ నంబుద్రి అరుణ్ స్వామి నేతృత్వంలో అయ్యప్ప స్వామి వారికి మరియు ఉపాలయాల్లో స్వాములకు కూడా అభిషేకాలు నిర్వహించి, శరణుఘోష అనంతరం తీర్థప్రసాద వినియోగము నిర్వహించినారు. ఉదయం 10 గంటలకు నుండి గణపతి, సకల దేవతా హెూమము, పూర్ణాహుతి నిర్వహించినారు.మధ్యాహ్నం శ్రీ శివన్ గురుస్వామి ఆశీసులతో అయ్యప్ప,శివ,భవాని, రామ మాల స్వాములకు మరియు భక్తులకు సుమారు 3000 మందికి అన్నప్రసాద వితరణ చెయ్యడం జరిగింది.సాయంత్రం 6:30 గంటల నుండి ధ్వజారోహణంతో ప్రారంభమైన పదునెట్టాంబడి మహాపడిపూజ కార్యక్రమం వేల మంది స్వాములు భక్తులు పాల్గొనగా శ్రీ శివన్ గురు భజన బృందం ఆధ్వర్యం లో మహా భజన అనంతరం పదునెట్టాంబడి కర్పూర జ్యోతి ప్రజ్వలనతో మహాపడిపూజ సమాప్తం అనంతరం మాలస్వాములకు, భక్తులకు అల్పాహార కార్యక్రమం జరిగినది.ఆలయ అధ్యక్షులు అడుసుమిల్లి జగదీష్ నేటి కార్యక్రమం నిర్వహించిన చిన్నాల సత్యనారాయణ,కి వారి కుమారులు రామారావు, ధర్మారావు మరియు అయ్యప్ప మాల స్వీకరించి నేటి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎన్.ఆర్.ఐ.తాళురి జయశేఖర్ స్వామికి ఆలయ మర్యాదగా సాలూవ తో సత్కరించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో సిలార్ సాహెబ్ కి సిపిఎం వినతి

తిరుమలాయపాలెం నవంబర్ 17 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలంలో ప్రధాన సమస్యలు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని 1200 మంది ఉన్నా ఇంతవరకు పెన్షన్లు మంజూరు కావటం లేదని అట్లాగే మండలములో విద్యార్థుల కనుగుణంగా ఉపాధ్యాయులు నియమించాలని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలని రోడ్డు పక్కనే ఐటిఐ కళాశాలను నిర్మించాలని మాతా శిశు కేంద్రీ ఆస్పటల్ ను ఏర్పాటు చేయాలని భక్త రామదాసు ద్వారా చెరువులకు లింకు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యలతో కూడుకున్న మెమోరాన్ని ఎంపీడీవో గారికి సమర్పించడం జరిగింది ఈ యొక్క సమక్షల సాధన కోసం నీకు సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో యొక్క సమస్యలకు పరిష్కారం చూపించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన




నిర్మించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బంధారపు సైదులు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు లక్ష్మీనారాయణ కొమ్ము నాగేశ్వరరావు వెంకట్ రెడ్డి దొండేటి నిర్మల్ రావు సుందరయ్య ఉమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో స్వర్ణ పతకాలు కైవసం

**ా మణుగూరు గురుకుల విద్యార్థినులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం : కరీంనగర్ జిల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో మణుగూరు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ ప్రదర్శించి మెరవడంతో పాఠశాల పేరు మరోసారి గర్వంగా నిలిచింది. అండర్%-%17 రిత్మిక్ ఫెయిర్ విభాగంలో విద్యార్థినులు ఎం. రమ్య, బి. సహస్ర అత్యుత్తమ ప్రదర్శనతో బంగారు పతకాలు సాధించారు. విజయంతో పాఠశాల ఆనందంలో మునిగిపోయింది. గెలుపొందిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ఆర్సివో అరుణ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాళ్లు వైనాల కావ్య, సరస్వతి, సుజాత, సునీత అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని




విజయాలను సాధించాలని ఆశీర్వదించారు.మణుగూరు గురుకులం నుండి వచ్చిన ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం నవంబర్ 17(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం కుదునూరు మరియు సత్యనారాయణ పురం మరియు చర్ల మరియు మేడివాయ మరియు గోమ్మగూడెం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రైతులు, మండల అధికారులు, మండల నాయకులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారుమాట్లాడుతూ రైతే రాజు అన్న నినాదంతో రైతు కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు



తీసుకొవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 26న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

**-ఊరూ వాడ కదిలి జయప్రదం చేయండి**
**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**

బోనకల్:అక్టోబర్17 నిజంచెపుతాం డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ఊరూ వాడ కదలి వచ్చి జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్ల, ఆళ్లపాడు, మోటమర్రి గ్రామాలల్లో శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. సిపిఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలు చేసిందన్నారు. ఓట్లు, సీట్లు కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనన్నారు. భారత స్వాతంత్రోద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వేలాది ఎకరాల భూమి పేదలకు పంచడంలో సిపిఐ కీలక పాత్ర పోషిందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో యువత కమ్యూనిస్టు పార్టీలలో చేరి గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆకాంక్షించారు. నిరుపేదలకు ఇళ్లు, రేషన్కార్డులు, పింఛన్లు దక్కే వరకు పేదల పక్షాన నిలబడి వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా ఖమ్మంలో 10 లక్షల మందితో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు 20 దేశాల పైగా ప్రతినిధులు, జాతీయ, ఆయా రాష్ట్రాల నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, ఆకెన పవన్, వంగాల కృష్ణ, కొంగర భాస్కరరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బెజవాడ నరేష్, బుంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ డిమాండ్



పాలేరు, ముదిగొండ. నవంబర్ 17 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ గ్రామస్తులు, విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. గత రెండుమూడేళ్లుగా ముదిగొండ గ్రామ నడిబొడ్డున మూడు వైన్‌షాపులు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ వైన్‌షాపులు పాఠశాల, కళాశాల, గ్రామ పంచాయతి, ప్రభుత్వ ఆస్పత్రి, వెటర్నరీ ఆస్పత్రి, సొసైటీ కార్యాలయం, వెలుగు కార్యాలయం, మసీదు, పాల కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాలకు చాలా దగ్గరగా ఉండటంతో మహిళలు, విద్యార్థులు భయంతో వెళ్లిపోవాల్సి వస్తోంది. సాయంత్రం సమయంలో ఈ దుకాణాల వద్ద ఎక్కువగా రద్దీ ఉండటంతో చిన్నచిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముదిగొండ గ్రామంలోని వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మధు వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్, శ్రీనివాస శబరి వైన్స్ యజమానులకు కూడా దుకాణాలు మార్చాలని కమిటీ తరఫున లేఖలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్, ఐఎన్‌టియూసీ మండల అధ్యక్షులు ఉసికెల రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఉండేటి శ్రీనివాసరావు, ముదిగొండ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె.గురవయ్య, లెక్చరర్ మారకాల సతీష్ రెడ్డి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ( డి )ప్రజా చైతన్య పాదయాత్ర

**- ఫిబ్రవరి మొదటి వారం నుండి**

**- టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం నవంబర్ 17(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణలో టిఆర్ఎస్ (డి) ప్రజా చైతన్య పాదయాత్రను ఫిబ్రవరి మొదటి వారం నుండి ప్రారంభిస్తున్నామని పాల్వంచలోని అయ్యప్ప నగర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణలో ఉద్యమకారుల సమస్యలు తెలుసుకోవడానికి, అమరులైన 1300 మంది కుటుంబాలను నేరుగా కలుసుకొని ఆ కుటుంబ కష్టనష్టాలను తెలుసుకోవడానికి, నష్టపోయిన తెలంగాణ రైతాంగం యొక్ బాధలనుతెలుసుకోవడానికి, సంక్షేమము లేక బాధపడుతున్న మహిళలనునేరుగాకలుసుకుంటూపెన్షన్ సరిగా అందకబాధపడుతున్న వృద్ధులను, వికలాంగులను, వితంతువులను కలుస్తూ సామాజిక తెలంగాణముఖ్యఉద్దేశంగా,బహుజనవాదాన్ని బలపరిచే విధంగా టిఆర్ఎస్ (డి) ప్రజా చైతన్య పాదయాత్ర ముందుకు కొనసాగుతుందని టిఆర్ఎస్ ( డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణతెలియజేశారు.అదేవిధంగా మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ తెలంగాణ 31 జిల్లాల నుండి తన కేడర్ను మొత్తం సమీకరించుకొని పోరాటం చేశాయి. పెద్దగా అనుకున్నంత ఫలితాలు సాధించలేకపోయాయి. నాలుగు లక్షల ఓటర్లు ఉంటే, కేవలం రెండు లక్షల ఓటర్లు మాత్రమే బయటకు వచ్చి ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా బయటకు రాని పరిస్థితుల్లో ఎలక్షన్స్ జరుగుతుండడం మంచి పరిణామం కాదు. తెలంగాణలో వర్గ విభేదాలతో బిజెపి ఎప్పటికీ అధికారంలోకి రాలేదు. ఇప్పటికీ సంక్షేమాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకుపోలేక, వర్గ విభేదాలతో కాంగ్రెస్ వచ్చే 2029 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. బి ఆర్ ఎస్ కుటుంబ తగాదాలతో, అవినీతితో కొట్టుమిట్టాడుతుంది. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత బయటకు వచ్చి కుటుంబ సభ్యులతో పాటు, బిఆర్ఎస్ అవినీతిపై పోరాటం చేస్తుండడంతో తెలంగాణలో టిఆర్ఎస్ (డి) ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతూ, తెలంగాణలో అధికారంలోకి వస్తుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మరి బాలరాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూనేమ్ సీతక్క, పాల్వంచ మండల అధ్యక్షులు వర్షా కృష్ణ, రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# -రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను.. వినియోగించుకోండి ఎమ్మెల్యే తెల్లం..





చర్ల నవంబర్ 17 (నిజం చెపుతాం) రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ప్రభుత్వం మద్దతు ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు రైతులకు సూచించారు సోమవారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు సత్యనారాయణపురం సొసైటీ పరిధిలోని కుదునూరు ఆర్ కొత్తగూడెం గొమ్ముగూడెం.తేగడ పరిధిలోని ఎర్రగడ్డ. చర్ల సొసైటీ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేరుగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు . తమ ధాన్యం అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎం శ్రీనివాసరావు. వ్యవసాయ శాఖ ఏవో. లావణ్య. ఏపీఎం లక్ష్మీ దుర్గ ఏపీఎం లక్ష్మీ దుర్గసత్యనారాయణపురం సొసైటీ అధ్యక్షులు మందపాటి అచ్యుత శ్రీనివాసరాజు చర్ల సొసైటీ అధ్యక్షులు రవికుమార్ కార్యదర్శులు దొడ్డి ప్రభువు సత్యనారాయణపురం సొసైటీ అధ్యక్షులు మందపాటి అచ్యుత శ్రీనివాసరాజు చర్ల సొసైటీ అధ్యక్షులు రవికుమార్. మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ రావు. నాయకులు నల్లపు. దుర్గాప్రసాద్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి. చీమలమర్రి మురళి కృష్ణ ఇందుల రమేష్ ఇందులో బుచ్చిరాజు బ్రహ్మానందరెడ్డి. పోలిన లంక రాజు. పోలిన రామచంద్రరావు సీతాపతి రాజు సీనియర్ నాయకులు రైతులు సొసైటీ కార్యదర్శులు. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# సమస్యలపై ఎమ్మెను నిలదీసిన.. బిటిఆర్ఎస్ నాయకులు..



చర్ల నవంబర్ 17( నిజంచెపుతాం) చర్లలో సోమవారం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను టిఆర్ఎస్ నాయకులు అడ్డుకొని నిలదీసారు తీశారు మండలంలోని ఉన్న వివిధ సమస్యలపై ప్రశ్నిస్తుండగా కాంగ్రెస్ నాయకుడు అడ్డుకొని దౌర్జన్యంగా ఎమ్మెల్యేను తీసుకెళ్లడం సరైనది కాదని బిఆర్ఎస్ నాయకులు దొడ్డి తాతారావు అన్నారు బస్ స్టాండ్ నుంచి కాలేజీ రోడ్డు పనులు గవర్నమెంట్ హైస్కూల్లో విద్యార్థులకు నీళ్ల ట్యాపులు లేక విద్యార్థులు ఇబ్బందులు. హైస్కూల్లో 56 లక్షల తో పాఠశాల పనులు ఇంతవరకు పూర్తి కాలేదని భద్రాచలం నుంచి చర్లకు బస్సులు తక్కువ రావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని చర్ల నుండి హైదరాబాదుకు చర్ల నుండి కొత్తగూడెం బస్సు ఏర్పాటు చేయాలని మండలంలోని వివిధ సమస్యలపై మాట్లాడుతున సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమస్యలు వినినీయకండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించి ఎమ్మెల్యేను బలవంతంగా తీసుకెళ్లడంపై తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యేగా గెలిపించిన బిఆర్ఎస్ కార్యకర్తలను పట్టించుకోకుండా మీ దిష్టిబొమ్మ దహనం చేసిన వారినేమీ వెంట తి ప్పుకోవడంపై విచారం వ్యక్తం చేశారు ఇకనైనా మండల సమస్యలపై స్పందించాలని ఆయనను కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ ఇకనైనా మండల సమస్యలపై స్పందించాలని ఆయనను కోరారుసీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పంజా రాజు కాకి అనిల్ తడికల బుల్లెబ్బాయి కనుకు వీరభద్రం వంకాయల కృష్ణ చెన్నుమల్ల వంశీ గాదం శెట్టి కిషోర్ సృజన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతీగింజను కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలి





**- దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దు**

**- రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**- చాతకొండలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : లక్ష్మీదేవిపల్లి నవంబర్17 (నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోనిరైతులు పండించిన ప్రతిగింజనూ కొనుగోలు చేసేవిధంగా అధికారులు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేదిలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని 'సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండాసహకారసంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో చాతకొండ, పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన అవసరం తప్పిందని, దీనివల్ల వారికి సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచుపుడి జగన్, డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, తహసీల్దార్ శిరీష, ఎంపిడివో అంకుబాబు, ఎంపివో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖా ఏఈ రాకేష్, సివిల్ సప్లై డీటీ మహేష్, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఆర్ఐ శివకృష్ణ, సిపిఐ నాయకులు దీటి లక్ష్మీపతి, నూనావత్ గోవిందు, మంద గ్రాబ్రియల్, కోడి లింగయ్య, వర్స లక్ష్మయ్య, మాధవరావు, మంకెన ప్రసాద్, క్రాంతిభూషణ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.


# ముదిగొండ వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ డిమాండ్



పాలేరు, ముదిగొండ. నవంబర్ 17 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ గ్రామస్తులు, విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. గత రెండుమూడేళ్లుగా ముదిగొండ గ్రామ నడిబొడ్డున మూడు వైన్‌షాపులు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ వైన్‌షాపులు పాఠశాల, కళాశాల, గ్రామ పంచాయతి, ప్రభుత్వ ఆస్పత్రి, వెటర్నరీ ఆస్పత్రి, సొసైటీ కార్యాలయం, వెలుగు కార్యాలయం, మసీదు, పాల కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాలకు చాలా దగ్గరగా ఉండటంతో మహిళలు, విద్యార్థులు భయంతో వెళ్లిపోవాల్సి వస్తోంది. సాయంత్రం సమయంలో ఈ దుకాణాల వద్ద ఎక్కువగా రద్దీ ఉండటంతో చిన్నచిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముదిగొండ గ్రామంలోని వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మధు వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్, శ్రీనివాస శబరి వైన్స్ యజమానులకు కూడా దుకాణాలు మార్చాలని కమిటీ తరఫున లేఖలు ఇచ్చారుఈ కార్యక్రమంలో జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్, ఐఎన్‌టియూసీ మండల అధ్యక్షులు ఉసికెల రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఉండేటి శ్రీనివాసరావు, ముదిగొండ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె.గురవయ్య, లెక్చరర్ మారకాల సతీష్ రెడ్డి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# మోడరన్ జూనియర్ కాలేజిలో విజయవంతంగా కంటి వైద్య శిబిరం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 17...నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణం మోడరన్ జి. ఆర్. సి. జూనియర్ కాలేజీ నందు మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో సోమవారం కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. 660 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరిలో 63 మందికి ఉచితంగా కళ్ళజోళ్లు అందజేయనున్నట్లు రావు పేర్కొన్నారు.కంటి సంబందిత సమస్యలతో బాధపడేవారికి కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం అందజేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని ఆయన ఈ సందర్బంగా కొనియాడారు. మోడరన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల రావు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది డి.నాగేశ్వరరావు, శివ, నాగలక్ష్మి, రమ్య జ్యోతి,మోడరన్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు జి. మాణిక్యం, ఎన్.సుధాకర్ తో పాటు ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్.శ్రీనివాస్ , మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఓటు చోరీ నిరసన లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 నిజం చెపుతాంజాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గాంధీ భవన్ లో నిర్వహించున ఓటు చోరీ నిరసన కార్యక్రమం లో పాలుగోన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ .ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు, వాసు, సచిన్, జయంత్, ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి వినేష్, పాషా,భాను, భాస్కర్, నాని, శివ, అజీమ్, ఇంతియాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు

# సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 17 (నిజం చెపుతాం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలంలో సీతారామ ప్రాజెక్ట్ మారెళ్ళపాడు లిఫ్ట్ పనులను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పంపు గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన, గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పేరిట వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేదని విమర్శించారు. అశ్వాపురం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ పనులు, నిర్మాణాలు తదితర విషయాలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల నుండి వివరాలు సేకరించారు. జిల్లాలోని రైతులకు సాగునీరు, త్రాగునీరు మరియు ఇతర అవసరాల నిమిత్తం ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని చెప్పారు. పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పినపాక నీటిపారుదల విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు టీ. వెంకటేశ్వరరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు కె. శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, నెల్లిపాక సహకార సంఘం అధ్యక్షుడు తుక్కని మధుసూదన్ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు ఉ సా అనిల్, మాజీ గ్రామసర్పంచ్ బట్ట సత్యనారాయణ, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకటరెడ్డి, యువ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, కోలా శశికాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రదాత

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల
-35 లక్షల రూపాయల వ్యయంతో సిబ్బంది గది, కంప్యూటర్ గది ఆవిష్కరణ






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 17 (నిజం చెపుతాం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సిబ్బంది గది (స్టాఫ్ రూమ్), కంప్యూటర్ గదిని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2008 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి డిగ్రీ కళాశాల అవసరాన్ని వివరించడంతో అప్పట్లోనే నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. పినపాక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. భవనాలు, అవసరమైన వసతులు, రహదారులు, కళాశాల ప్రాంగణ ప్రహరీ గోడ వంటి పనుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులను తీసుకొని వచ్చామని చెప్పారు. కళాశాలలో అనుభవజ్ఞులైన బోధన సిబ్బందిని నియమించామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇంచార్జ్ డివి రామారావు, బి. శ్రీనివాస చారి, డీజీఎం ఎస్. రమేష్, ఐటిడిఏ ఇంజినీరు మధుకర్, డీజీఎం పర్సనల్ జి. శివప్రసాద్, ఎమ్మార్వో నరేష్,ఎంపీడీవో శ్రీనివాస్, ఎం పి ఓ వెంకటేశ్వరరావు డీజీఎం పర్సనల్ %ఽ% అకౌంటెంట్ అనురాధ, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, శివాలయం అధ్యక్షుడు కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్యతో పాటు మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 17(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని చాంద్ ఖాన్ పల్లి యాదమ్మ భర్త అంజనెయిలు గారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే గారు సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూము ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు హౌసింగ్ అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక సదస్సును విజయవంతం చెయ్యండి

**- సబ్ కలెక్టర్ ఉమా హారతి**
**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 17(నిజం చెపుతాం) నారాయణఖేడ్ లో తేదీ 18 నుండి 20 వరకు జరగనున్న ( విద్యా వైజ్ఞానిక ) సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గారు కోరారు. ఈ తక్షిల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్, తదితరులు పాల్గొని సైన్స్ పేయర్ ను ప్రారంభిస్తారని తెలిపారు.. నారాయణ ఖేడ్ లో ఏర్పాటుచేసిన ఈ సైన్స్ పేయర్ లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల వందలాదిమంది విద్యార్థులు, మార్గదర్శకులైన ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు.. 18వ తేదీ నాడు సాయంత్రం5 గంటలకు నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు . 19 తేదీ నాడు వివిధ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు ప్రదర్శనలు తిలకిస్తారన్నారు. 20వ తేదీ నాడు కూడా ప్రదర్శన తిలకిస్తారని అన్నారు. ఈ విజ్ఞాన సదస్సులో ఏడు విభాగాలలో దాదాపు 700 విజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయన్నారు. మన జిల్లా నుండి ఈ సదస్సుకు ఎంపికైన రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కూడా కనబరిచారన్నారు . ఈసారి కూడా అంతే అద్భుతంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వారి వారి ప్రదర్శనలు తీసుకొస్తారని వాటిని ప్రత్యేకంగా మూడు రోజులపాటు అందరికీ తిలకించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సును అందరు విద్యార్థులు.. ప్రతిరోజు సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉ ంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ లింబాద్రి , మండల విద్యాధికారులు విశ్వనాథ్, మన్మధ కిశో,ర్ నాగారం శ్రీనివాస్, రాములు , రాజశేఖర్ , పిజిహెచ్ఎంలు నర్సింలు పండరి, గోపాల్ యాదవ్ రెడ్డి సైన్స్ ఫెయిర్ మీడియా ఇంచార్జ్ భాస్కర్, చంద్రశేఖర్ఆచార్య రమేష్ నాగనాథ్ ,నిర్వహణలో వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఉమ్మడి జిల్లా కెప్టెన్ గా మక్తల్ శ్రీ గీతం పాఠశాల విద్యార్థి గౌతమ్ చంద్ర.




రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఉమ్మడి జిల్లా కెప్టెన్ గా మక్తల్ శ్రీ గీతం పాఠశాల విద్యార్థి గౌతమ్ చంద్ర.నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17 ( నిజం చెపుతాం) వచ్చే నెల డిసెంబర్ లో భద్రాచలం లో జరిగే అండర్ 14 ఉమ్మడి జిల్లా కెప్టెన్ గా మక్తల్ శ్రీ గీతం పాఠశాల విద్యార్థి గౌతమ్ చంద్ర ను ఎంపిక చేయడం జరిగింది ఇట్టి సందర్భంగా పెద్దలు సన్మానం చేస్తూ వెనుక బడిన పాలమూరు జిల్లా మక్తల్ ప్రాంతం నుండి గత కొన్ని నెలలు గా క్రికెట్ లో అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్న గౌతమ్ ను ఉమ్మడి జిల్లా కెప్టెన్ గా నియమించడం సంతోషకరమని భవిష్యత్ లో ఈ విద్యార్థి అనేక అంచలుగా ఎదిగి తాను చదువుతున్న పాఠశాల కు మరియు ఈ ప్రాంతం కు మరింత పేరు తీసుకురావాలని ఆశా భావం వ్యక్తం చేసారు. ఇట్టి కార్యక్రమం లో తెరాస నాయకులు శ్రీనివాస్ గుప్త గారు డి స్ ఓ వెంకటేష్ గారు, తెలంగాణ స్పోర్ట్స్ అతారిటీ కోశాధికారి లక్ష్మి నారాయణ గారు, ప్రైవేట్ పాఠశాల ల జనరల్ సెక్రటరీ అంజిరెడ్డి గారు, గౌరవ ట్రస్మా సభ్యులు శ్రీ రమేష్ రావ్ గారు,శ్రీ సత్యనారాయణ గౌడ్ గారు గీతం పాఠశాల పోషక కమిటీ అధ్యక్షులు మణికంఠ గారు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి భాగ్య లక్ష్మి గారు పాల్గొన్నారు

# భగత్ సింగ్ నగర్ గుడిసె వాసులకు న్యాయం చేయండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ టెంబర్ 17 నిజంచెపుతాంమేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ జె లక్ష్మీలు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగినది. ఇప్పుడు కొంత మంది ఖాళీ ఉన్న ప్రదేశంలో కొత్త గుడిసెలు వేయడంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కావున ఇప్పుడు వేస్తున్న కొత్త గుడిసెలను వెంటనే తొలగించాలని ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై కొంతమంది కోర్టు కేసు వేయడం జరిగినది. ఈ కోర్టు కేసు ఆపిల్ వెయ్యాలని కొంతమంది గుడిసెలలో దప్పు చాటింపు చేసి లాయర్ కు డబ్బులు కట్టాలని పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయడం జరుగుతున్నది. కావున ఈ కేసును ప్రభుత్వమే తీసుకుని ఈ పేద ప్రజల పక్షాన న్యాయం పోరాటం చేయాలని లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని ఎవరైతే స్థానికంగా గుడిసెలలో నివాసం ఉంటున్నారో పట్టాలు రాని వారికి వెంటనే ప్రభుత్వం తరపున పట్టాలు ఇప్పించాలని ఎవరైతే కాళి స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారో వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నుంచి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే ఎం యు కార్యదర్శి %ఽ% అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, ఇస్తారి పాల్గొనడం జరిగినది.

# కార్పొరేటర్ బొంతు శ్రీదేవి జన్మదిన వేడుకల్లో రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 నిజం చెబుతాం జిహెచ్ఎంసి హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సుర్వి మురళి గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, బిక్షపతి చారి విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

# భగత్ సింగ్ నగర్ గుడిసె వాసులకు న్యాయం చేయండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ టెంబర్ 17 నిజంచెపుతాంమేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ జె లక్ష్మీలు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగినది. ఇప్పుడు కొంత మంది ఖాళీ ఉన్న ప్రదేశంలో కొత్త గుడిసెలు వేయడంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కావున ఇప్పుడు వేస్తున్న కొత్త గుడిసెలను వెంటనే తొలగించాలని ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై కొంతమంది కోర్టు కేసు వేయడం జరిగినది. ఈ కోర్టు కేసు ఆపిల్ వెయ్యాలని కొంతమంది గుడిసెలలో దప్పు చాటింపు చేసి లాయర్ కు డబ్బులు కట్టాలని పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయడం జరుగుతున్నది. కావున ఈ కేసును ప్రభుత్వమే తీసుకుని ఈ పేద ప్రజల పక్షాన న్యాయం పోరాటం చేయాలని లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని ఎవరైతే స్థానికంగా గుడిసెలలో నివాసం ఉంటున్నారో పట్టాలు రాని వారికి వెంటనే ప్రభుత్వం తరపున పట్టాలు ఇప్పించాలని ఎవరైతే కాళి స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారో వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నుంచి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే ఎం యు కార్యదర్శి %ఽ% అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, ఇస్తారి పాల్గొనడం జరిగినది.

## చిలుకానగర్ డివిజన్లో 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 నిజం చెపుతా%శీ%చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు మరియు బ్యాంక్ కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సుమారు 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులనుపర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల లో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ హరిలాల్ ,డి ఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, పల్లె వేణు గౌడ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బంటి గౌడ్, చిన్న,బ్యాంక్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు గఫూర్ జి ఎస్ సందీప్ భూషణ్, వెంకటేశ్వరరావు, బాలా గౌడ్, రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవి వర్మ, కృష్ణారెడ్డి, వి బి ఎస్ కే భాస్కరరావు, సత్యనారాయణ, గౌసుద్దీన్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**- మండల అభివృద్ధి అధికారి జి విజయలక్ష్మి..**

మాడ్గుల నవంబర్ 17( నిజం చెపుతాం): మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లను మండల అభివృద్ధి అధికారి జి విజయలక్ష్మి సోమవారం పరిశీలించారు.ఈ మేరకు వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని గృహ నిర్మాణ శాఖ ఎఇ పృధ్వీ రాజుకు పరిష్కరించవలసిందిగా సూచించారు.ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, మండల కేంద్రానికి చెందిన మాజీ



ఎంపీటీసీ దేవయ్య గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వెలుగు గుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో నేడే గిరిప్రదక్షిణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 నిజం చెపుతాం శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం లో తేది.18.11.2025 మంగళ వారం, మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 6.00 గం.ల నుండి వెలుగు గుట్ట చుట్టూ స్వామి వారి ఊరేగింపు ని ఆలయ అర్చకులు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ పెద్ది గారు శ్రీకాంత్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగిరిప్రదక్షిణ ఫలితంపరమేశ్వరుడు స్వయంభూ లింగ రూపంలో వెలసిన ఈ ఎలుగుగుట్ట కాలాంతరంలో వెలుగు గుట్టగా మారింది వెలుగులు కురిపించే ఆలింగ రూపుడైన మల్లిఖార్జుని దివ్యకాంతులతో కూడా ఆ పేరు వచ్చివుండవచ్చు. ఈ అద్భుత శైవక్షేత్రం సమస్త దేవతల నివాస స్థానం కావున హరిహరాదులకుఎంతో ప్రీతికరమైన ఈ పరమ పవిత్రమైన ఈ కార్తీక మాసమున భక్తుల కొంగు బంగారమైన ఈ వెలుగు గుట్టకు గిరిప్రదక్షిణ చేసినంత మాత్రానే గత జన్మల చెడు కర్మలన్నీ తొలగిపోయి కోరికలు నెరవేరుతాయని మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం."ఐశ్వర్యం ఈశ్వరాదిచేతే " అది ఈ శాస్త్ర వచనం.. అనగా సకల ఐశ్వర్యములు అనుగ్రహించువాడు ఆపరమేశ్వరుడు కావున ఈ గిరిప్రదక్షిణ వలన సకల కర్మలు, గ్రహ, దారిద్ర్య దోషములు తొలగి అష్టైశ్వర్యములు, మోక్షము కలగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధించును. మీ అన్ని కొరికలు నెరవేరును భక్తులు ఇట్టి మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని అన్నారప్రదక్షిణ నియమాలు సాంప్రదాయ దుస్తులతో, పాదరక్షలు లేకుండా "ఓం నమః శివాయ" భగవన్ నామస్మరణతో చేయవలని ఆలయ పూజారి ఫణి శర్మ తెలియజేశారుత

## అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక మౌలిక వసతుల గురించి ప్రజావాణిలో ఫిర్యాదు

శేరిలింగంపల్లి, నవంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆఫీస్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని స్మశాన వాటికలో మౌలిక వసతుల గురించి ఈరోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. మౌలిక వసతులైన ప్రహరీ గోడ,దహన సంస్కారణ వాటిక, స్నానపు గదులు, నీటి వసతులు, వీటి గురించి గతంలో ఎనిమిది సంవత్సరాల క్రితం ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 2012 సంవత్సరం లో దాదాపు 20 లక్షల వ్యయంతో వివిధ




పనులకు అప్పటి ఎమ్మెల్యే అయినా బిక్షపతి యాదవ్ శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటికి మాత్రం అభివృద్ధి పనులు మాత్రం మొదలు పెట్టలేదు. అలాగే మా యొక్క స్మశాన వాటికకు సంబంధించి హద్దులు విస్తీర్ణం కొలత గురించి కూడా అర్జీలు పెట్టుకున్నాము కానీ ఇప్పటివరకు ఈ కొలతలు గురించి కూడా చెప్పలేదు దయచేసి ఇప్పటికైనా ఈ యొక్క పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయగలరని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో గోపాల్, యాదగిరి, సీతారాం, నరేందర్, కేశవ్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## తమ పిల్లలే తల్లిదండ్రులకు అసలైన ఆస్తులు

**-10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమవేశంలో నారాయణపేట్ డిప్యూటీ కలెక్టర్ పాణి రాజ్**




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17( నిజం చెపుతాం)సోమవారం రోజు నారాయణపేట డిప్యూటీ కలెక్టర్ పాణి రాజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల యొక్క చదువును గురించి ప్రతి రోజు విద్యార్థులు 5 గంటలకు లేచి చదవాలని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో తప్పకుండా పాల్గొని తమ విద్యార్థుల యొక్క చదువును గురించి చర్చించాలని విద్యార్థుల యొక్క మార్కులను తల్లిదండ్రుల యొక్క వాట్సప్ కు పంపడం జరుగుతుంది అని ప్రతి ఉపాధ్యాయుడు మరియు తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతిరోజు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి యొక్క హోంవర్క్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి పాఠశాలకు వరుసగా గైరాజరైనచో విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ఏ కాలేజీలో చేరినారో సమాచారము ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని విద్యార్థి తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణంలో చదివేటట్లు ఏర్పాటు చేయాలి విద్యార్థులు గత సంవత్సరము సంబంధించిన ప్రశ్న పత్రాలను చూసి చదవవలెనని తెలియజేశారు మధ్యాహ్న భోజనము తరగతి గదులు పరిశీలించడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడి వారి నుండి విద్యార్థుల యొక్క సమాచారాన్ని రాబట్టడం జరిగింది మరియు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజు మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులకు 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని వారిని ఉదయము 5 గంటలకు చదివేటట్లు చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థికి వేకప్ కాలనీ చేయాలని విద్యార్థిని తల్లిదండ్రులకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేసినటువంటి తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని విద్యార్థులు మంచిగా చదివినచో తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు వస్తుందని ప్రభుత్వం సరఫరా చేసినటువంటి అభ్యాస దీపికలను విద్యార్థులు బాగా చదివినచో అందరూ ఉత్తీర్ణులు అవుతారని భౌతిక జీవశాస్త్ర ఉపాధ్యాయులు ల్యాబ్ లో ప్రయోగాలు ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారని మరియు ప్రతి విద్యార్థి స్లిప్ టెస్ట్ గ్రాండ్ టెస్ట్ రాయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి డిసిసిబి కార్యదర్శి రాజేంద్ర కుమార్ మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ అధికారి యాదవ్ శెట్టి మరియు మధుసూదన్ రావు భాను ప్రకాష్ నరసింహ నర్సింలు రఘురాంరెడ్డి ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు

## ఈనెల 24న బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముందు శాంతియుత ధర్నా

**- రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్, బిజెపిలదే..**

**-బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్**




సోమాజిగూడ, నవంబర్ 17(నిజం చెప్తాం): ఈనెల 24న కాంగ్రెస్ బిజెపిల రాష్ట్ర కార్యాలయాల ముందు శాంతియుత ధర్నాను దిగ్విజయం చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాదు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల రక్షణకు రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ బిజెపిలపైనే ఉందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన రాజారామ్ యాదవ్.. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామంటే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కేవలం బీసీల గెలుపుగానే చూడాలని, అది ఏమాత్రం కాంగ్రెస్ గెలుపు కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బీసీలు రాజకీయంగా బొంద పెడతారని అన్నారు. సామాజిక న్యాయం అంటూ దేశమంతా తిరుగుతున్నా రాహుల్ గాంధీ బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. పార్లమెంటులో వెంటనే ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ ప్రధానిని చెప్పుకునే నరేంద్ర మోడీ.. బీసీల 42% రిజర్వేషన్ రక్షణ కోసం రాజ్యాంగ సవరణకు ఎందుకు ముందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. హిందువుల బాగోగుల గురించి నిరంతరం మాట్లాడే కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టిలో బీసీలు హిందువులు కారా అని ప్రశ్నించారు. ఈనెల 24న కాంగ్రెస్, బిజెపిల రాష్ట్ర కార్యాలయాల ముందు తలపెట్టిన శాంతియుత ధర్నాను ( గాంధీ గిరి ) బీసీ వర్గాలు దిగ్విజయం చేయాలని రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకోటి ముదిరాజ్, బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్, బీసీ జనసభ ఉపాధ్యక్షుడు బూర వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు కుసుమ కృష్ణ ప్రసాద్, శ్రీశైలం యాదవ్, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెరిపేటి రామ్ రాజ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, నవంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో సినీటౌన్ యజమాని జెరిపేటి రామ్ రాజ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవం గా జరిగాయి. వ్యాపారవేతలు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. శేరిలింగంపల్లి యూవ నాయకులు లీలనంద్ గౌడ్ మాట్లాడుతు నా చిన్ననాటి మిత్రుడు ఇలాంటి జన్మదినం వేడుకలు ఇంకెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి కృపా కటాక్షం రామరాజు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు లీలనంద్ గౌడ్, షాకీర్,, నీళ్ల శెట్టి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని...

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**






శేరిలింగంపల్లి, నవంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి శాలువతో ఘనంగా సత్కరించిన కార్పొరేటర్ ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ%ొ% ప్రధానోపాధ్యాయులు శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయన్నారు. 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో వెలకట్టలేని సేవలందించి, ఎలాంటి మచ్చ లేకుండా ఒక క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దక్కించుకుని ఎలాంటి చెడ్డపేరు లేకుండా కృషి చేసినటువంటి వారికి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ రంగారెడ్డి అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల పి ఆర్ టి యు అధ్యక్షులు హనుమంతు, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, కొండాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పి ఆర్ టి యు నాయకులు శివరాజ్, అనంత్ రెడ్డి, నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట వైన్స్ షాపులతో చుట్టుపక్కల కుటుంబాలకు ఇబ్బందులు

కేశంపేట నవంబర్ 17 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలోని షాద్ నగర్ ఆమనగలు వెళ్లే దారిలో వైన్ షాప్ ముందు వాహనాలు విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తూ దారికి అడ్డంగా వాహనాలు నిలుపుతూ రోడ్డుపైన వెళ్లి వారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు, ఇట్టి విషయాన్ని సంబంధిత వైన్ షాప్ వారికి తెలియజేశాము ఫలితం లేకుండా పోయింది, రోజు రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ మందుబాబులు టాయిలెట్ చేయడం జరుగుతుంది, చుట్టుపక్కల కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నారు, రోడ్డుపై రాకపోకలకు ఇబ్బంది కలిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు, కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి జనావాసాలకు దూరాముగా తరలించాలని షాద్నగర్ సిఐ కివినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకార్ శివాజీ.నక్క చంద్ర శేఖర్.శివగౌడ్.శంకర్ చారి.శ్రీనివాస్ చారి.దసరి మహేష్.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు



## మేం కూడా డిజిటల్ అరెస్ట్ బాధితులమే: నాగార్జున

డిజిటల్ అరెస్టు మోసాలపై సినీ నటుడు నాగార్జున సంచలన విషయం వెల్లడించారు. తమ కుటుంబంలోనూ ఒకరు ఈ మోసగాళ్ల బారిన పడ్డారని, రెండు రోజుల పాటు ఇంట్లోనే నిర్బంధానికి గురయ్యారని తెలిపారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లేలోపు మోసగాళ్లు తప్పించుకున్నారని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ తో భేటీ తర్వాత జరిగిన మీడియా సమావేశంలో నాగార్జున ఈ వివరాలు వెల్లడించారు.ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, రాజమౌళి, దిల్ రాజు తదితరులు హైదరాబాద్ సీపీ సజ్జనార్ ను ఆయన ఆఫీసుకు వెళ్లి కలిశారు.

# మాడ్గుల మండలంలో దొంగల హల్ చల్

**- తాళం వేసిన ఇండ్లే వారి టార్గెట్ ఇండ్లే...**
**- వరుస చోరీలతో బాంబేలు ఎత్తుతున్న ప్రజలు..**



మాడ్గుల, నవంబర్ 17( నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంతో పాటు,ఇర్విన్ లో ఇటీవల వ్యవసాయ పొలంలో నిల్వచేసిన పత్తి దొంగతనం అదేవిధంగా ఆదివారం రాత్రి కోలుకులపల్లి గ్రామంలో సుక్క పందుల జంగయ్య ఈ మధ్యకాలంలోనే మాల్ టౌన్షిప్ లో నివాసం ఉ ండడంతో,ఇంటిలో ఎవరు లేరని చరబడి అల్మార తాలాన్ని ధ్వంసం చేసి ఏమైనా దొరుకుతుందనే ఆశతో ప్రయత్నించినప్పటికీ అందులో ఏమి దొరకకపోవడంతో అందులోని వస్తువులను చిందరవందరగా వేసి వెళ్ళిపోయారు.కోలుకులపల్లిలో ఈ యెడాది ప్రారంభంలో రెండు భూమి లేని కుటుంబాలు గొర్రెలు, మేకల పెంపకంతో జీవిస్తున్న కుటుంబలలో గొర్రెలను మేకలను రాత్రి వేళలో ఎత్తుకుపోయారు. ఈ విషయంపై అప్పట్లో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యమని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ ఆ కుటుంబాలు పోలీసులు న్యాయం చేస్తారని ఎదురుచూస్తూనే ఉన్నారు. ప్రభుత్వాలు గ్రామ పోలీసు వ్యవస్థను పెట్టి రాత్రింబవళ్లు పహారా కాస్తున్నప్పటికీ ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టరా అన్న చందంగా మారిపోయిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఆ కుటుంబాలకు న్యాయం జ రి ే గ ల ా , ొ ా జ క ీ య ొ ం నాయకులు,అధికారులు,ఇకనైనా గ్రామ పోలీసు వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని ప్రయత్నిస్తే తప్ప ఇంటి దొంగలను పట్టుకోవడం సాధ్యం కాదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై రక్షణ శాఖ మండలంలో ఎలాంటి బందోబస్తు ఏర్పాటు చేస్తదో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

# రసాయనక ఎరువులను తగ్గించి భూసారాన్ని కాపాడుదాం

**-రైతులతో వ్యవసాయ అధికారి ప్రతిజ్ఞ.**



బయ్యారం:నవంబర్.17(నిజం చెపుతాం)మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో రైతులకు, సమగ్ర,సస్యరక్షణ,ఎరువుల,విత్తనాల కోసం కార్డులను మండల వ్యవసాయ అధికారి రాజు సోమవారం రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి సాగు రైతుకు వ్యవసాయ శాఖ నుండి ఎరువుల కార్డులను అందించి సక్రమ మార్గంలో ఎరువులు విత్తనాలు అందించేందుకు సమగ్రమైన రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. 2025-26 ఖరీఫ్ సంవత్సరంలో యూరియా కోసం రైతుల ఇబ్బందులను గమనించి కార్డులు పంపిణీ చేసి,సక్రమ మార్గంలో ఎరువులను వాడే విధంగా చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.అనంతరం రైతులతో మోతాదుకు మించి ఎరువులను వాడకుండా,సేంద్రియ పద్ధతిలో పచ్చి రొట్ట, పశువుల విసర్జకాలు వాడి భూసారాన్ని కాపాడి సమాజనికి మంచి పోషకాహారం నాణ్యమైన విత్తనాలు,ఆహారం అందించే విధంగా కృషి చేస్తామని రైతులతో ఏఓ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ లు నాగరాజు,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ... ఆర్థిక సహాయం

**- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్..**



మాడ్గుల నవంబర్ 17 ( నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార రాములు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్, కొప్పుల శ్రీరాములు గౌడ్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కొప్పుల శివకుమార్ గౌడ్ 3వేల రూపాయలు కొప్పుల శ్రీరాములు గౌడ్ 2వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామస్వామి,కొప్పుల భరత్,తోట శ్రీనివాస్,పందుల శ్రీకాంత్ గౌడ్,పందుల అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అవగాహనకార్యక్రమం



జడ్చర్ల నవంబర్ 17 (నిజం చెపుతాం)
జిల్లా ఎస్.పి. డి.జానకి ఆదేశాల మేరకు..., పోలీసు స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాదేపల్లిలో "సురక్ష పోలీసు కళాబృందం", "షీ టీం" "మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం( ఏ హెచ్ టి యు టీం)" మరియు "థర్మో కేబుల్ లిమిటెడ్ %డ% శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్"వారి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అవగాహనా కార్యక్రమం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్చర్ల పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ జయప్రసాద్ మాట్లాడుతూ
విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, విలువలతో కూడిన జీవనవిధానంతో, క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు వివరించారు.

కళా బృందం సభ్యులు మాట పాటలతో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుంది. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గంజాయి మొదలగు మత్తు పదార్థాల ఉ త్పత్తి, అక్రమ రవాణా, అమ్మడం కొనడం మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను (డ్రగ్స్) విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. అమన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. డి.జానకి సందేశాన్ని పోలీసులు విద్యార్థులకు వినిపించారు.
కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, "థర్మో కేబుల్ లిమిటెడ్ %డ% శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్" ప్రతినిధి బండి వేణు సురక్ష పోలీసు కళా బృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, శివరాములు, బాల్ రాజ్,ఏ.హెచ్.టి.యు సభ్యులు జ్యోతి, రజిత షిటీమ్ సభ్యులు అరుంధతి, మాధవి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యబాబోయ్ హైడ్రా మళ్ళీ మొదలైంది.

**-రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్ గా పరిగణించింది.**

శేరిలింగంపల్లి, నవంబర్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది, అయితే ఈసారి వీకెండ్ లో కాకుండా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టడం గమనార్హం. గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్లో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధరరావు ఆక్రమణలపై పలువురు బాధితులు హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం గత మంగళవారం సంధ్యా శ్రీధర్ రావు పై తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్ గా పరిగణించింది. మొత్తం 20 ఎకరాల పరిధిలో వేసిన లేఔట్లో 162 వరకు ప్లాట్లుండగా.. అందులోని మెజార్టీ ప్లాట్లు తనవే అనే ఉద్దేశ్యంతో రహదారులు, పార్కులు ఆక్రమిస్తే వ్యవస్థలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించింది. హైడ్రా అందుకే ఆక్రమణలను తొలగించిందని పేర్కొంది. ఒకసారి లే ఔట్ వేస్తే.. అదే కొనసాగుతుందని స్పష్టం చేసింది. సంధ్యా శ్రీధర్ రావు రహదారుల ఆక్రమణలను ఇటీవల హైడ్రా తొలగించిన విషయం తెలిసిందే. ఈ విషయమై సంధ్యా శ్రీధరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా జస్టిస్ విజయ్సేన్ రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బాధిత ప్లాట్ యజమానులు కూడా వారి గోడును హైకోర్టుకు విన్నవించుకున్నారు. లే ఔట్లో సరిహద్దులన్నీ చెరిపేసి ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారని సంధ్యా శ్రీధర్రావుపై ఫిర్యాదు చేశారు. ఎక్కువ ప్లాట్లు కొని.. తమను భయపెట్టి మిగతావి కూడా సొంతం చేసుకోవాలని సంధ్యా శ్రీధరరావు ప్రయత్నించారని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఎక్కువ ప్లాట్లు తనవే ఉ న్నాయని.. లే ఔట్లోని రహదారులు, ఆ పక్కనే ఉన్న తమ ప్లాట్లు, పార్కులు సరిహద్దులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదేమని అడిగితే తమపై దాడి చేసేవారని బాధితులు తెలిపారు. ఓ ప్లాట్ యజమానురాలిపై దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు కూడా పెట్టారని సంధ్యా శ్రీధర్ రావుపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఇందుకు గాను సంధ్య శ్రీధర్రావుకు రూ. 10 లక్షలు సుప్రింకోర్టు ఫైను విధించిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తమ ప్లాట్లు చూడడానికి కూడా వీలు లేకుండా చేశారని వాపోయారు. నేరుగా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సమయంలో తాము హైడ్రాను ఆశ్రయించామని బాధితులు తెలిపారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రహదారుల ఆక్రమణలను నిర్ధారించాక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మాకు పెట్టిన ఇబ్బందులను కోర్టుకు విన్నవించుకోవడానికే తాము ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యామని చెప్పారు. బాధితుల ఫిర్యాదులన్నీ విన్నాక జస్టిస్ విజయ్సేన్రెడ్డి ఇప్పటికే రహదారుల పునరుద్ధరణకు తాము హైడ్రాకు సూచించామని బాధితులకు తెలిపారు. అందులోని ప్లాట్ల యజమానులకు అండగా హైకోర్టు ఉంటుందని ధైర్యం చెప్పారు. లే ఔట్లోని రహదారులను, పార్కులను పునరుద్ధరించాలని హైడ్రాకు హైకోర్టు మరోసారి సూచించింది. ఫైనల్ హియరింగ్ కోసం ఈనెల 18వ తేదీకి కేసును వాయిదా వేసింది. ఈ నేపథ్యంలోనే హైడ్రా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టింది. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. అనుమతులు లేని షేడ్స్ కట్టడాలను తొలగించారు హైడ్రా సిబ్బంది.





# బడి పిల్లలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 16(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని కేసారం,బాలంపల్లి గ్రామాల నుండి రాయగిరి ఉన్నత పాఠశాలకు వెళ్ళే బడి పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ...కేసారం గ్రామము నుంచి రాయగిరి ఉన్నత పాఠశాలకు వెళ్ళేందుకు గతములో ఆర్టీసీ బస్సులు ఉదయం సాయంత్రం వేళల్లో నడిచేవని,ప్రస్తుతం బస్సులు రావడం లేదని వారు కలెక్టర్ కు తెలిపారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరం విద్యార్థులు అడవిమార్గాన నడిచి వెళ్ళేటకు అవకాశం లేదని,ఆటో చార్జీలు చెల్లించలేక పోతున్నామని వారు కలెక్టర్ కు వివరించారు.పిల్లల రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సును ఉదయం మరియు సాయంత్రం వేళల్లో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో విద్యార్థుల తల్లిదండ్రులు కాశపాక కవిత,ఎస్. వ ు ు న్నీ , ఎ న్ . శా ర ద , వి . య ా మి ు ని , ని . ె హ ా చ్ లలిత,సి. హెచ్. అనిత,యాదయ్య,రవి,నర్సింహ,బాలస్వామి,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

**- ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా గర్ల్స్ కన్వెన్షన్..**
**- ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ..**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 17: భూపాలపల్లి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించుకోవడం జరిగింది ఈ యొక్క కన్వెన్షన్ కి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ దాస గాని సుమ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు ఏదైతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థినిలకు అనేకమైన హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చినటువంటి హామీలు తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దాంతోపాటు. సంక్షేమ హాస్టల్స్ లో ఉండి చదువుకునే విద్యార్థినిలకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా అన్నారు. బిజెపి ప్రభుత్వం 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రాష్ట్రాలలో మహిళలపై అనేకమైన సార్లు దాడులు జరుగుతున్నాయని అని వారు ఈ సందర్భంగా అన్నారు మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంపై ఆమె మండిపడ్డారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించని యెడల పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు దాంతోపాటు మహిళలకు అన్ని రంగాల్లో సమానమైన ప్రాధాన్యత కల్పించాలని వారు అన్నారు దాంతోపాటు మహిళలకు ఇస్తానన్నటువంటి హామీలు భాగంగా స్కూటీలను తక్షణమే ఇవ్వాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు తక్షణమే సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని వారి సందర్భంగా అన్నారు



# బారసాల వేడుకల్లో పాల్గొన్న శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి



మోటకొండూరు: నవంబర్ 17(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ మానెగల్ల విక్రమ్ ప్రవళిక ముదిరాజ్ కూతురి బారసాల వేడుక మోటకొండూరు పట్టణ కేంద్రంలో వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ లోడే చంద్రశేఖర్,క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ రిపోర్టర్ గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రని విజయవంతం చేయండి.

- నాయి బ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్

సంస్థాన్ నారాయణపురం, నవంబర్17,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ జన జాగృతి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శికిలమెట్ల ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... నాయి బ్రాహ్మణ డిమాండ్ల సాధనకై నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పునంతల బాలకృష్ణ ఆధ్వర్యంలోతేది: 18 , 11 , 2025 మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహం నుండి పెద్ద ఎత్తున ట్యాంక్ బండ్ దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగే పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకై పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా క్షౌర వృత్తిలోని కార్పొరేట్ శక్తులు ప్రవేశించి మా బ్రతుకుతెరువుపై దెబ్బతీస్తుందన్నారు. ప్రభుత్వం క్షౌరశాలల ఏర్పాటుకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీ వర్గాల్లో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యమిచ్చి సామాజిక న్యాయం పాటించాలన్నారు.మన నాయి బ్రాహ్మణులు రాజకీయంగా,విద్య, ఉపాధి రంగాల్లో మన జాతిని చైతన్యపరిచేందుకు నాయి బ్రాహ్మణ జన జాగృతి యుద్ధానికి సిద్ధమై మన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించే ఇట్టి పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శికిలమెట్ల శ్రీనివాస్, దోమలపల్లి కిరణ్ కుమార్, ఎస్.స్వామి,శికిలమెట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల బహిరంగ సభను జయప్రదం చెయ్యండి

**- భారత గడ్డపై సీపీఐ 100 ఏళ్ల ప్రస్థానం...-**
**- డిసెంబర్ 26న,ఖమ్మంలో 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలు...**
**- లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి.**
**- సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి**

డిండి నవంబర్ 17, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో భారత కమ్యూనిస్టు పార్టీ  బస్సు జాతర నేడుపేదల పక్షాన నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 1925 డిసెంబర్ 26న,ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్బంగా డిసెంబర్ 26 న,ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సీపీఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పల్లా వెంకట్ రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ల చరిత్రను ప్రజానీకానికి చాటెందుకు,100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15 న, గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాతర సోమవారం డిండి మండల కేంద్రానికి చేరింది.ఈ సందర్బంగా పార్టీ శ్రేణులు జాతాకు పెద్ద ఎత్తున స్వాగతం పలికి,జాతకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహ్,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లను శాలువా పూలమాలలతోసన్మానించారు.అనంతరం ర్యాలీగా వెళ్లి రాజీవ్ గాంధీ చౌరస్థలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు.100 ఏళ్ల ఉత్సవాల సందర్బంగా పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో గత సంవత్సరం 26 న ప్రారంభమై దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సహంగా జరుగుతున్నాయని అన్నారు. బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తి కి రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారాని అన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసిన జైలలో పెట్టిన అలుపెరగకుండా కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా ప్రజా సంఘాల నిర్మించి వ్యక్తచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో  సీపీఐరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బొడ్డుపల్లి వెంకటరమణ,సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్,సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు రవీంద్ర శర్మ,వెంకటేశ్వర్లు, సోమిడి శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్, జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి,నూనె రామస్వామి, వల్లమల్ల ఆంజనేయులు, పల్లా రంగారెడ్డి నాయకులు కామేపల్లి కళ్యాణ్,ఎనమళ్ళ నవీన్, సూరిగి వినయ్,తదితరులు పాల్గొన్నారు.



# రజకుల సంక్షేమానికి కృషి చేస్తా- కార్మిక శాఖ మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 17.. నిజం చెపుతాం న్యూస్.. రాష్ట్రంలో రజకుల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం ద్రాక్షారామం మార్కెట్ యార్డ్ ఆవరణలో రాష్ట్ర రజక చైతన్య సేవా సంస్థ అధ్యక్షులు కాకినాడ రామారావు అధ్యక్షతన రజకుల వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం  అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ  రజకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం  వారికి చెరువులు కేటాయి%శీ%పు, రుణాలు మంజూరు,  పనిముట్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ను  పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని సభలో హామీ ఇచ్చారు. వన సమారాధన ద్వారా జాతి సమైక్యత సాధ్యమవుతుందన్నారు. గుంటూరు -2 ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ  కూటమి ప్రభుత్వం రజకులను గుర్తించి తనకు ఎమ్మెల్యే సీటు కేటాయించారని కృతజ్ఞతలు తెలిపారు. రజకుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభాధ్యక్షులు, రాష్ట్ర రజక చైతన్య సేవా సంస్థ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు మాట్లాడుతూ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు



తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న సమస్య  రజకులను ఎస్సీ జాబితాలో కలపాలని, మంత్రి సుభాష్ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. 18 రాష్ట్రాల్లోనూ, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ  రజకులను ఎస్సీల్లో చేర్చారని  ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే  జీవో నెంబర్ 344  ప్రకారం రజకులకు ప్రతి గ్రామంలో చెరువులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఏ ఎం సి డైరెక్టర్ కేశనకుర్తి వెంకటేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సూది కొండ రాముడు, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి శివాజీ తదితరులు మాట్లాడుతూ ఐకమత్యంతో అన్ని సమస్యలు  సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో  పెద్ద ఎత్తున రజక సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతులకు బదిలీ ప్రక్రియ వేగవంతం చేయాలి..





– జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

కాకినాడ, నవంబర్ 17 (నిజం ప్రతినిధి):  కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతుల పేరును బదిలీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

కాకినాడ సెజ్ భూములు రైతులు పేరున బదిలీ చేసే ప్రక్రియపై సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవెన్యూ, కెఎస్ఈజెడ్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెజ్ భూముల వివరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో యు. కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఎస్ఈజెడ్ లిమిటెడ్ ద్వారా 1189 ఎకరాల భూమిని 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉందన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు రెవెన్యూ, కెఎస్ఈజెడ్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయతో పనిచేసి సెజ్ భూములను రైతుల పేరును బదిలీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు.

సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె.శ్రీరమణి, జిల్లా రిజిస్టర్ జయలక్ష్మి, పాడా పీడీ చైత్ర వర్షిణి, ఎస్ఈజెడ్ ఇన్చార్జి ఎస్డీసీ పి. వేణుగోపాలరావు, కాకినాడ సెజ్ జీఎం ఎం.శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ఎంపిటిసి బృందం

బిక్కవోలు, నవంబర్ 17 (నిజం చెపుతాం న్యూస్):ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదల ఆరోగ్య హక్కులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాలు కార్యక్రమానికి బలభద్రపురం గ్రామంలో విశేష స్పందన లభించింది.ఎంపిటిసి%-%1 సబ్బేళ్ళ సుజాతా వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు కర్రి అచ్చిరెడ్డి, బిక్కవోలు మండలం ప్రచార కమిటీ అధ్యక్షుడు కర్రి దుర్గారెడ్డి పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.సంతకాల కార్యక్రమం కొనసాగుతుండగా, గ్రామంలోని యువత, మహిళలు, పెద్దలు విశేష ఆసక్తితో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.పేదల



వైద్య భద్రత కోసం జగన్ చేస్తున్న పోరాటానికి తమ వంతు మద్దతు ఇస్తున్నామనే భావంతో ప్రజలు సంతకాలు చేస్తున్న తీరు చుట్టుపక్కల వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు కృషి చేసిన గ్రామ నాయకులను,కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందించారు.

# పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ -కె.టి. సుధాకర్

కాకినాడ, నవంబర్ 17 (నిజం ప్రతినిధి):  కాకినాడ నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులను నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కె.టి. సుధాకర్ సోమవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు.  ఇంచార్జ్ కమిషనర్ సుధాకర్ భానుగుడి సెంటర్, టూ టౌన్, చిన్న మార్కెట్, మూడు లైట్ జంక్షన్, జిల్లా పరిషత్ సెంటర్ , బాలాజీ చెరువు సెంటర్ ప్రాంతాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ  "కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని. డ్రైనేజీల్లో చెత్త వేయకుండా, తడి చెత్త%-%పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించాలి," అని సూచించారు.శానిటేషన్ నిర్వహణలో సమర్థత పెంచేందుకు ఇన్‌స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. వివేకానంద పార్కు వద్ద గల అన్న క్యాంటీన్ ను కూడా ఆయన సందర్శించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో  హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు  సత్తిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# నవంబర్ 28, 29 తేదీల్లో రాజమండ్రిలో పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభలు-బి. సిద్ధూ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 17.. నిజం చెపుతాం న్యూస్...ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) రాష్ట్ర 24వ మహాసభలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నవంబర్ 28, 29 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో, ఈ మహాసభలను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా నేతలు పిలుపునిచ్చారు.సోమవారం రామచంద్రపురం పట్టణంలోని వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ మాట్లాడుతూ...పి.డి.ఎస్.యు గత 51 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం, సమాన సమాజ స్థాపన కోసం నిరంతర పోరాటం చేస్తోంది. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక స్పృహ పెంపొందించడం, సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేసిందన్నారు.జాతీయంగా మరియు అంతర్జాతీయంగా జరుగుతున్న రాజకీయ%-%సామాజిక పరిణామాల్లో సామ్రాజ్యవాద విషసంస్కృతికి వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు నిరంతరం రాజీలేని పోరాటాలు జరిపిందని బి. సిద్ధూ గుర్తుచేసారు.రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తల్లికి వందనం సమస్య, ఫీజు రీయింబర్స్‌మెంట్




లోపాలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, హాస్టల్ మెస్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి అంశాలపై పి.డి.ఎస్.యు తీవ్రంగా పోరాడుతోందని వివరించారు.ఈ నేపథ్యంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర 24వ మహాసభలను రాజమండ్రిలోజరుపుతున్నామని, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి వి. భీమ శంకరం, ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు చింతా రాజారెడ్డి, పీ.వై.ఎల్ నాయకులు వి. నాగ రాజు,  పి.డి.ఎస్.యు నాయకులు ఆర్.మురళీకృష్ణ, ఆర్.చైతన్య ,పి గణేష్, ఎం. మణికంఠ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా యూనిటీ మార్చ్..

కాకినాడ, నవంబర్ 17 (నిజం ప్రతినిధి):  యువతలో ఐక్యత భావం, దేశ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో ఐక్యత మార్చ్ (యూనిటీ మార్చ్) ను నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా ట్రైనీ కలెక్టర్ మానీషా పేర్కొన్నారు.  భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ కాకినాడ జిల్లా  ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి సాంబమూర్తి నగర్ ఆదిత్య ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ వరకు నిర్మించిన 5 కి.మి పాదయాత్రను ట్రైనీ కలెక్టర్ మానీషా..ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభంమైన ఈ పాదయాత్ర భానుగుడు జంక్షన్, కోకిల రెస్టారెంట్, మదర్ థెరిస్సా స్టార్టింగ్ సెంటర్ మీదుగా  ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చేరుకుంది.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా మేరా యువ భారత్ (మై భారత్) పోర్టల్ నేతృత్వంలో యూనిటీ మార్చ్‌ను దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.

# డిసెంబర్ 26 న చలో ఖమ్మం



**-సీపీఐ వందేళ్ళ సభ ను విజయవంతం చేయండి**
**-పెద్దాపురం జట్ల లేబర్ యూనియన్ సమావేశం లో తాటిపాక మధు**

కాకినాడ జిల్లా, నవంబర్ 17(నిజం ప్రతినిధి): సీపీఐ శత దినోత్సవం సందర్భంగా సీపీఐ వందేళ్ల పండుగ సభ ఖమ్మం పట్టణం లో జరగనుందని ఈ సందర్భంగా కాకినాడ జిల్లా నుండి 6 బస్ లు ఏర్పాటులు చేశామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు.సోమవారం ఉదయం స్థానిక పెద్దాపురం  జామెయిల్ తోటలో పెద్దాపురం ఏఐటియుసి విస్తృతస్థాయి సమావేశం జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు వై.రామకృష్ణ అధ్యక్షతన  జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మ గౌరవం అనే అంశాలపై ఈ నెల 18వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని పార్టీ జాతీయ సమితి పిలుపునిచ్చిందని, ఈ పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శతాబ్ది వార్షికోత్సవ సందర్భంగా డిసెంబర్ 20 నుండి 26 వరకు ఆయా శాఖలలో జెండాల ఆవిష్కరణ చేయాలని, జిల్లా జాత నిర్వహించాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 26 న కేంద్ర కార్మిక, రైతు  సంఘాలు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన ఆందోళనకు పిలుపునిచ్చిందని, ఈ పిలుపులో భాగంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని నవంబర్ 26న జరిగే నిరసన ధర్నా జయప్రదం చేయాలని ఆయన అన్నారు. 44 ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ కుదించడం వల్ల కార్మికుల నష్టపోయే పరిస్థితి ఎక్కువగా ఉందని,కోడ్స్ అమలులోనే భాగంగానే పని గంటలు పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నాయని, షాప్ అండ్  ఎక్స్టాబ్లేషన్ చట్టం అమల్లో భాగంగా 8 గంటల పని దినాలను 10 గంటలు పని దినాలు పెంచే జీవోలు తీసుకొస్తుందని ఆ జీవోలు రద్దు చేసే వరకు పోరాటాల నిర్వహించాలని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నవంబర్ చివరి వారంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం కాకినాడలో జరగనున్నదని, దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది రెడ్ల సత్యనారాయణ, వెంకటరమణ, త్రిమూర్తులు, సూర్యనారాయణ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# కాలానుగుణంగా మెకానిక్కులు మార్పు చెందాలి.



మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మారుతున్న కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహనాల మెకానిక్కులు మార్పు చెందాలని అప్పుడే తమ వృత్తిలో రాణించ గలుగుతారని పలువురు వక్తలు పేర్కొన్నారు.మచిలీపట్నం టూవీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్,దింటకుర్తి సుధాకర్ లు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యం ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకుంటూ మెకానిక్కులు ముందుకు సాగుతుండాలని సూచించారు.గతానికి భిన్నంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని కోరారు.అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వృత్తిపరమైన సమస్యలు కారణంగా ఇందులో పని చేసే వారి సంఖ్య క్రమేణా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.అనారోగ్య పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని విచారం వ్యక్తం చేశారు.అక్షరాస్యత తక్కువగా ఉండటం,పేదరికంతో వేలమంది కార్మికులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఇద్దరు టూవీలర్స్ అసోసియేషన్ సభ్యుల దంపతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గెడ్డం రాజు,కొట్టే వెంకట్రావు,పెద్దసంఖ్యలో మెకానిక్కులు,తదితరులు పాల్గొన్నారు.అనంతరం కార్తీక వన సమారాధన జరిగింది.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం )గోపాల్ పేట్ మండలం తాడిపర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు



లో డే రఘు, లోకా రెడ్డి, శివన్న, పిట్టల రవికుమార్, ధీరమల్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం వన సమారాధన

కాకినాడ, నవంబర్ 17 (నిజం ప్రతినిధి): కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం 43వ కార్తీక వన సమారాధన కార్యక్రమం నగరంలో స్థానిక భాస్కర్ నగర్ లోగల సంఘ కార్యాలయ ఆవరణలో ఉల్లాస భరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా సంఘ నాయకులు ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,%శ్రీ% ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ ,కర్రి పద్మశ్రీ పాల్గొని మాట్లాడుతూ ఏ సామాజికవర్గానికైనా ఐక్యమత్యమే ప్రధానమని,అప్పుడే హక్కులను సాధించుకోగలరని పేర్కొన్నారు.అదేవిధంగా పద్మశాలిల సమస్యలు పరిష్కారానికి,సంఘ భవన నిర్మాణానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింజమూరి వెంకట సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు,ట్రెజరర్ వల్లభదాసు శివాజీ గణేష్,ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గారమేష్,లు మాట్లాడుతూ 43వ కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని అందరి సహకారంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సంఘీయులందరూ కుటుంబాలతో పాల్గొని ఐక్యత చాటే విధంగా ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.అలాగే ప్రభుత్వం పద్మశాలి సంక్షేమ సంఘానికి కేటాయించిన స్థలంలో నూతన భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.స్థానిక




ప్రజాప్రతినిధులు సంఘ నూతన భవన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు.వచ్చే ఏడాది నూతన భవనంలో కార్తీక వన సమారాధన నిర్వహించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ పద్మశాలి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వింజమురి భాస్కరరావు, పొన్నగంటి సత్యనారాయణ,చుక్కల రామారావు, బొజ్జా శ్రీశైలం,న్యాయవిభాగం అధ్యక్షులు జగ్గారపు మల్లికార్జున, మంచంశెట్టి నటరాజ్,పందిరి బాబి, చిలుకోటి రామ్మోహన్రావు,పలివెల లక్ష్మీరాజ్,తుమ్మ కుమారి,సీరం ప్రసాద్,నందం శ్రీనివాసు,బడిగంటి దేవి రాజశేఖర్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్ పర్సన్, బడి గంటి సురేష్ ,కొల్లి శివ నాగేశ్వరరావు,అధిక సంఖ్యలో పద్మశాలి సామాజిక వర్గీయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించండి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఒసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహ సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.నేడు ప్రజావాణికి మొత్తం 31 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణిలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సైతం పాల్గొని పరిశీలించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయక నిధి పేద ప్రజలకు వరం..

**- సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన సరితమ్మ**

**- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)సిఎం సహాయక నిధి పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండ అని సరితమ్మ అన్నారు.. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో అబ్దుల్ ముజీబ్ 60,000/– నర్సింహులు కోతులగిద్ద 13,500/–, నవీన్ కుమార్ గౌడ్ 16,000/–, ముష్టి రమేష్ 60,000/– సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా అందజేసినారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద,మధ్యతరగతి కుటుంబాల సంక్షేమ దెయ్యంగా సిఎం సహాయ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రసుత సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వంలో



ఎప్పటికప్పుడు నిరంతరం కొనసాగే ప్రక్రియగా కొనసాగుతుందన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,భాస్కర్ యాదవ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్ శ్రీనివాసులు, రాఘవేంద్ర, కృష్ణయ్య గౌడ్ ఉన్నారు.

# దత్తత గోడ పాస్టర్ ఆవిష్కరణ

**- దత్తత తీసుకోవడం ఒక వరం%-%కలెక్టర్ సగిలి షన్మోహన్**

కాకినాడ, నవంబర్ 17 (నిజం ప్రతినిధి):కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ను అనుసరించి 2025 సంవత్సరంలోని నవంబర్ నెలలో భాగంగా దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతాయి. దీనిలో భాగంగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు కలెక్టర్ సగిలి షన్మోహన్ కాకినాడ జిల్లా వారు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ప్రతి ఒక్కరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ను అనుసరిస్తూ చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరం, అలాగే రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలు దృష్టిలో పెట్టుకొని దళారీలను నమ్మి అలాగే ఇబ్బందులకు గురి కావద్దని, చట్ట పరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని తెలియజేసినారు. ఒకవేళ ఎవరైనా చట్ట విరుద్ధంగా దత్తత తీసుకుంటే చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. దత్తతలో ఉండే వివిధ రకాలైనటువంటి వెసులుబాట్లు అనగా రిలేటివ్ అడాప్షన్ ( రక్తసంబంధీకుల దత్తత ), స్టెప్ పేరేంటెడ్ ఆప్షన్ తదితర అంశాల మీద అందరికీ అవగాహన కల్పించాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బందికి సూచించారు. నవంబర్ మాసం అంతా గ్రామస్థాయి, మండల స్థాయి, డివిజనల్ స్థాయిలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా దత్తత ప్రచార కార్యక్రమాలను




ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు.ఈ సంవత్సరం నవంబర్ –2025 మాసం అంతా కూడా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తతకు ఇచ్చుట గురించి అవగాహన కార్యక్రమాలు జరిపించడం జరుగుతుందని ,శ్రీయుత ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ కాకినాడ జిల్లా వారు శ్రీమతి చెరుకూరి లక్ష్మి తెలియజేసినారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖను సంప్రదించవలసినదిగా తెలియజేయుచున్నారు. ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ . వెంకట్రావు, సంరక్షణ అధికారులు కె. శ్రీనివాస్, జె. విజయ మరియు శిశు గృహ ఇంచార్జ్ మేనేజర్ రేవతి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్ లు తప్పనిసరిగా వాడాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)జిల్లాలో నిర్ధారించిన వరి కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పానగల్ మండలంలో కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఐకెపి, సహకార సంఘం వారు సమన్వయం చేసుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో వరి కోగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి రైతుకు సత్వరమే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి, ఆన్లైన్ లో చేసిన డేటా ఎంట్రీ కి పొంతన లేదని, డేటా ఎంట్రీ అంత ఆలస్యం ఎందుకు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు తూకం చేసుకొని మిల్లుకు పంపిన వెంటనే రైతుకు డబ్బులు పడే విధంగా వెంట పడాలని ఇదే ప్రధాన బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 291 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అందులో 10,682 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించి 6000 మెట్రిక్ టన్నులకు మాత్రమే ఆన్లైన్ ఎంట్రీ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు 876 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు డబ్బులు పడే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో నిబంధనల ప్రకారమే కొనుగోలు చేయాలని, ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా వాడే విధంగా చూడాలన్నారు. నాణ్యమైన వడ్లు ఇస్తే మిల్లర్లు ఒక్క గ్రాము కూడా తరుగు తీయకుండా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.వడ్లు తరలించే అన్ని వాహనాలకు జియో ట్యాగింగ్ చేయాలని, సేకరించిన వడ్లు ఉంటే కేటాయించిన మిల్లులో ఉండాలి లేదంటే గోదాములో ఉండాలి తప్ప పక్కదారి పట్టడానికి వీలు లేదన్నారు.మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని, బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్లు ప్రైవేట్ మిల్లింగ్ సైతం చేసుకోడానికి వీలు లేదన్నారు.బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులను వెంటనే సీజ్ చేయాల్సిందిగా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.వరి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలసత్వం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, కోఆపరేటివ్ అధికారి ఇందిరా, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, మార్కెటింగ్ అధికారీ స్వరణ్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది.తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్‌కు 382 అర్జీలు..



కాకినాడ, నవంబర్ 17 (నిజం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, ఎస్ఎస్ఏ ఏపీవో పి.వేణుగోపాల రావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ. త్రినాథ్ తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని డీఆర్వో వెంకటరావు..అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలపై మొత్తం 382 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. వివిధ సమస్యల పరిష్కరం నిమిత్తం ప్రజల నుంచి అందుతున్న అర్జీలను సంబంధిత శాఖ అధికారులు స్వయంగా పరిశీలించి సకాలంలో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని డీఆర్వో వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత న్యాయ సలహాల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)జిల్లాలో నిర్ధారించిన వరి కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పానగల్ మండలంలో కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఐకెపి, సహకార సంఘం వారు సమన్వయం చేసుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో వరి కోగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి రైతుకు సత్వరమే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి, ఆన్లైన్ లో చేసిన డేటా ఎంట్రీ కి పొంతన లేదని, డేటా ఎంట్రీ అంత ఆలస్యం ఎందుకు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు తూకం చేసుకొని మిల్లుకు పంపిన వెంటనే రైతుకు డబ్బులు పడే విధంగా వెంట పడాలని ఇదే ప్రధాన బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 291 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అందులో 10,682 మెట్రిక్ టన్నులు మిల్లులకు తరలించి 6000 మెట్రిక్ టన్నులకు మాత్రమే ఆన్లైన్ ఎంట్రీ చేయడం పై






ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు 876 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు డబ్బులు పడే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో నిబంధనల ప్రకారమే కొనుగోలు చేయాలని, ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా వాడే విధంగా చూడాలన్నారు. నాణ్యమైన వడ్లు ఇస్తే మిల్లర్లు ఒక్క గ్రాము కూడా తరుగు తీయకుండా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.వడ్లు తరలించే అన్ని వాహనాలకు జియో ట్యాగింగ్ చేయాలని, సేకరించిన వడ్లు ఉంటే కేటాయించిన మిల్లులో ఉండాలి లేదంటే గోదాములో ఉండాలి తప్ప పక్కదారి పట్టడానికి వీలు లేదన్నారు.మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని, బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్లు ప్రైవేట్ మిల్లింగ్ సైతం చేసుకోడానికి వీలు లేదన్నారు.బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులను వెంటనే సీజ్ చేయాల్సిందిగా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.వరి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలసత్వం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, కోఆపరేటివ్ అధికారి ఇందిరా, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది.తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం పలు నూతన గృహప్రవేశాలకు హాజరయ్యారు.పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వెంకటయ్య కుమారుడు కురుమూర్తి నూతన గృహప్రవేశానికి సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇంటి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు.మనిషి జీవితంలో నూతన గృహ నిర్మాణం ఒక కలలాగా ఉంటుందని అలాంటి కళా సహకారమైన రోజున ఆ ఇంటి యజమానికి ఎంతో ఆనందంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో అల్వాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.వనపర్తి పట్టణం భగీరథ కాలనీ లో నూతన గృహ ప్రవేశం చేపట్టిన తిరుపతయ్య గృహప్రవేశా కార్యక్రమానికి శాసనసభ్యులు హాజరై సత్యనారాయణ స్వామి వ్రత తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా పోలవరం పనులు..
# పునరావాస నిధులపైనే సందిగ్ధం

**- పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం.. నిధుల బదిలీలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం**

**- పునరావాస నిధులు ప్రత్యేక ఖాతాకు మళ్లించకపోవడంపై కేంద్రం అసంతృప్తి**

**- గోదావరి వరద ప్రవాహంలోనూ కొనసాగుతున్న హెడ్‌వర్క్స్ పనులు**

**- ఈ డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేయాలని లక్ష్యం**

**- ఈ నెల 6న కేంద్ర జలశక్తి మంత్రితో ఏపీ జలవనరుల శాఖ మంత్రి భేటీ**

**- వచ్చే నెల నుంచే ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనుల ప్రారంభానికి సన్నాహాలు**

బహుళార్థ సాధక ప్రాజెక్టు పోలవరం పనులు ఒకవైపు వేగంగా సాగుతుండగా, మరోవైపు నిర్వాసితుల సహాయ, పునరావాసానికి సంబంధించిన నిధుల విషయంలో తీవ్ర జాప్యం నెలకొంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక ఖాతాకు పూర్తిగా బదిలీ చేయకపోవడంపై కేంద్ర జలశక్తి శాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం ప్రాజెక్టు పురోగతిపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం రూ. 5,052.71 కోట్లను విడుదల చేయగా, అందులో రూ. 1,830 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత ఖాతాకు బదిలీ చేయాల్సి ఉంది. అయితే, కేంద్రం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తన ఖాతాలో జమ చేసుకుంది. పోలవరం కోసం ప్రత్యేకంగా తెరిచిన ఖాతాలోకి నిధులను పూర్తిగా మళ్లించకపోవడంపై కేంద్రం ఇటీవల అసహనం వ్యక్తం చేసింది. ఈ నిధులు బదిలీ అయితేనే సహాయ, పునరావాస కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు వీలుంటుందని జలవనరుల శాఖ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, 41.15 మీటర్ల కాంటూరు పరిధిలో భూసేకరణ, పునరావాసం కోసం అదనంగా రూ. 1,107 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 6వ తేదీన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతితో పాటు, నిధుల బదిలీ అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.వరదల్లోనూ ఆగని పనులుగోదావరి నదికి వరద వస్తున్నప్పటికీ, పోలవరం హెడ్‌వర్క్స్ పనులు మాత్రం శరవేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన డయాఫ్రమ్ వాల్ పనులలో ఇప్పటికే 56 శాతం (37,302 క్యూబిక్ మీటర్లు) పూర్తయ్యాయి. మిగిలిన పనులను ఈ డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బంకమన్ను ప్రాంతంలో జరుగుతున్న వైబ్రో కంపాక్షన్ పనులు కూడా 74 శాతం పూర్తయ్యాయి.డయాఫ్రమ్ వాల్ నిర్మాణం డిసెంబర్ 31 నాటికి పూర్తి కాగానే, దానిపై ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ పనులను ప్రారంభించాలని జలవనరుల శాఖ భావిస్తోంది. వాస్తవానికి ఈ పనులను వచ్చే నెల నుంచే మొదలుపెట్టి, 2027 జులై నాటికి పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అయితే, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్లకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జల సంఘం నుంచి ఇంకా ఆమోదం లభించాల్సి ఉంది.

# హైదరబాదీలపై ఆర్టీసీ బాదుడు

హైదరాబాద్‌లో ఆర్టీ సీ చార్జీలను పెంచుతూ టీజీఆర్టీసీ నగరవాసులకు షాకిచ్చింది. గ్రేటర్ హైదరాబా ద్, సికింద్రాబాద్ పరిధిలో సేవలందిస్తున్న సిటీ బస్సుల చార్జీలను గణనీయం గా పెంచుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. పెంచిన ఈ చార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో నిత్యం బస్సుల్లో ప్రయాణించే లక్షలాది మందిపై అదనపు ఆర్థికభారం పడనుంది.ఆర్టీసీ తాజా నిర్ణయం ప్రకారం, సిటీ బస్సు సర్వీసుల్లో ప్రయాణించే స్టేజీల ఆధారంగా ఛార్జీల పెంపు వర్తిస్తుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ ఈ సర్వీసుల్లో మొదటి మూడు స్టేజీల వరకు టికెట్‌పై రూ.5 అదనపు భారం పడనుంది. నాలుగో స్టేజీ నుంచి ఆపై స్టేజీలకు రూ.10 అదనంగా వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ పేర్కొంది.అదేవిధంగా, మెట్రో డీలక్స్, ఈ ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5 పెంచగా, రెండో స్టేజీ నుంచి రూ.10 చొప్పున అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఛార్జీల పెంపుతో నగరంలో ప్రతిరోజూ బస్సుల్లో ప్రయాణించే లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులపై నేరుగా ప్రభావం చూపనుంది. పండుగ సీజన్ ముగియగానే ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకోవడంపై ప్రయాణికుల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది.




# ఆదివాసీ యోధుడు బిర్సా ముండా



భారత ఆదివాసీ చరిత్రలో బిర్సా ముండా పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. 1875 నవంబర్ 15న జార?ండ్ లోని చోటానాగ్‌పూర్ ప్రాంతంలోని ఉలిహాట్ గ్రామంలో జన్మించిన బిర్సా ముండా బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటు నడిపాడు. బ్రిటిష్ ప్రభుత్వం అమలు చేసిన 1878 అటవీ చట్టాలు, జమీందారులు, సాహుకారుల చేతుల్లోకి గిరిజన భూములు చేరడం వల్ల ఆదివాసీలు సంప్రదాయ భూ హక్కులు కోల్పోయారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా 'జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి) నినాదంతో బిర్సా ముండా ఆదివాసీలను ఐక్యం చేశాడు. కేవలం పాతికేళ్ల వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఎలా మరణించాడనేదానికి స్పష్టమైన ఆధారాలు లేకపోయినా విషం ఇచ్చి జైల్లోనే చంపేశారని ఆదివాసీలు భావిస్తున్నారు. బిర్సా ముండా మరణించినా, ఆయన త్యాగం ఆదివాసీ హక్కుల పోరాటానికి శాశ్వత ప్రేరణగా నిలిచింది.భారత రాజ్యాంగం 5, 6వ షెడ్యూళ్ల ద్వారా ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పించింది. ఆంధ్రప్రదేశ్‌లో 1/70 చట్టం, జార?ండ్‌లో సంతాల్ కౌలుదారీ చట్టం, పెసా, అటవీ హక్కుల చట్టం 2006, ఎస్సీ-ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వంటివి ఆదివాసీ హక్కులను కాపాడతాయి. కానీ ఈ చట్టాలు కార్పొరేట్ కంపెనీలకు అడ్డుగా ఉన్నాయని, వీటిని బలహీనపరుస్తూ 2023 ఫారెస్ట్ కన్సర్వేషన్ అమెండ్‌మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు. గ్రామసభ అనుమతి లేకుండానే అటవీ భూములను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. ఇన్ ప్రిన్సిపల్ అప్రూవల్ స్టేజ్-1 ద్వారా గ్రామసభకు సంబంధం లేకుండా కార్పొరేట్ కంపెనీలకు ఆమోదం లభిస్తుంది. ఇటీవల ప్రధానంగా బొగ్గు, ఇనుము, బాక్సైట్ మొదలగు మైనింగ్ తోపాటు హైడ్రో పవర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు భూమి కేటాయిస్తున్నారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పోర్టల్ ప్రకారం 5 లక్షల ఎకరాల అటవీ భూమిని కార్పొరేట్లకు కేటాయించారు. ఇందులో 23 శాతం మైనింగ్, బొగ్గు, హైడ్రో పవర్ ప్రాజెక్టులకు. జార?ండ్‌లో 18,610 హెక్టార్లు, ఛత్తీస్‌గఢ్‌లో 4,431.91 హెక్టార్లు, ఎ.పి లో 10 వేల ఎకరాలు హైడ్రో పవర్ ప్రాజెక్టులకు కేటాయించారు. ఒరిస్సాలో అదానీకి కేటాయించిన ప్రాంతాల్లో 6 లక్షల చెట్లు నరికారు.ఆదివాసీలు ప్రకృతి ఆరాధకులు. జల్, జంగిల్, జమీన్‌ను పూజిస్తారు. బిర్సా ముండా 1875-1900 మధ్య సర్నా మతాన్ని స్థాపించి, బ్రిటిష్ వలసవాదంపై పోరాటానికి ఆదివాసీలను ఐక్యం చేశాడు. 2011 జనాభా లెక్కలలో 50 లక్షల మంది "ఇతరులు" కాలమ్‌లో సర్నా ధర్మాన్ని రాశారు. జాతీయ ఎస్టీ కమిషన్ కూడా సర్నా ధర్మాన్ని స్వతంత్ర మత కేటగిరీగా గుర్తించాలని సిఫారసు చేసింది. కానీ బిజెపి, ఆర్ఎస్ఎస్ 'ఆదివాసీలు హిందూ మతంలో భాగమే' అంటూ సర్నాకు స్వతంత్ర మత గుర్తింపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హిందూ మతాన్ని బలవంతంగా ఆదివాసీలపై రుద్దాలని ప్రయత్నం చేస్తున్నది. అందుకే "మాకు స్వతంత్ర మత కోడ్ కావాలి-హిందూ లేబుల్ కాదు" అని పలు ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.2025లో ఛత్తీస్‌గఢ్, ఒడిశాలో 74 క్రైస్తవ వ్యతిరేక ఘటనలు నమోదయ్యాయి. ఆదివాసీ ప్రాంతాల్లో మత ఘర్షణలు పెరిగాయి. అనేక రాష్ట్రాల్లో సంఘపరివార్ శక్తులు మత ఘర్షణలను ప్రేరేపిస్తున్నారు. "సబ్ కా సాత్, సబ్ కా వికాస్" నినాదానికి విరుద్ధంగా హిందూ కేంద్రీకృత రాజకీయాలను ప్రోత్సహించడం తగదు.బిజెపి మరోపక్క ఆదివాసి ఉద్యమాలు, పోరాటాలను బలహీన పరచడం, ఆదివాసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం ప్రధాన లక్ష్యంగా చేసుకొని, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నది. ఉదాహరణకు జార?ండ్ ముక్తి మోర్చా బలంగా ఉన్న ప్రాంతంలో ఆదివాసీ తెగల మధ్య ఉన్న వైరుధ్యాన్ని గుర్తించి, వివిధ రూపాల్లో ఐక్యతను విచ్ఛిన్నం చేసింది. విడిపోయినవారిని తన దగ్గర చేర్చుకోవడానికి బిజెపి కొన్ని సంక్షేమ పథకాలను ప్రకటించింది. మరోవైపు తెగల మధ్య చిచ్చు పెడుతున్నది. ఆదివాసీల నిజమైన సమస్యలు-భూ హక్కులు, అటవీ హక్కులు,

# ఆధ్యాత్మిక ప్రభావం

నారాయణఖేడ్ ప్రాంతంలో భక్తి మార్గం, దైవభక్తి అత్యధికంగా ఉంది. కర్ణాటకలోని బసవేశ్వరుడు వీరశైవ లింగాయత్ సమాజం, మహారాష్ట్రలోని ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రం పండరీపూర్ వార్కారి సాంప్రదాయం ఇక్కడ నిత్యం మారు మోగుతుంది. వీటితోపాటు బడే పహాడ్, గుల్బర్గా, బసవ కళ్యాణ్, గానుగాపూర్, ధారూరు వంటి ప్రాంతాల్లో సందర్శిస్తూ ప్రజలు నిత్యం తమ ఇష్టదైవాలను పాటిస్తారు. ఇక్కడి ప్రాంత ప్రజలు దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా తిరిగి వస్తారని స్థానికులు అనుకుంటారు. ఇప్పుడిప్పుడే రాజస్థానీ భాష సైతం నారాయణఖేడ్ ప్రాంతంలో మాట్లాడగలుగుతున్నారు. మాది కంగ్టి మండలం. నేను ఎనిమిది భాషలను మాట్లాడగలను. నారాయణఖేడ్ ప్రాంతంలో ఆరు భాషలు ఉండగా ఆంగ్లం, కోయ భాషను సైతం మాట్లాడగలుగుతాను. చిన్ననాటి నుంచి అన్ని భాషల్లో మిత్రులతో కలిసి ఉండటంవల్ల నేర్చుకున్నాను.నేను మరాఠీ భాషను సైతం మాట్లాడగలను. నారాయణఖేడ్ ప్రాంతంలో పుట్టినప్పటికీ కూడా మరాఠీ, కన్నడ, హిందీ, ఉర్దూ భాషలు మాట్లాడగలను. మాకు నారాయణఖేడ్‌లో ప్రింటింగ్ ప్రెస్ ఉంది. దీంతో చిన్ననాటి నుంచి వివిధ భాషలను అందరితో మాట్లాడుతూ సహజంగానే నేర్చుకున్నాను. లంబాడా, ఇంగ్లీషు భాషలను అర్థం చేసుకోగలను. భాషా ఎత్తు రాష్ట్రాల ఏర్పాటు సమయంలో నారాయణఖేడ్ ప్రాంతం కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాలతో కలిసి ఉండగా ప్రత్యేక భాషా రాష్ట్రాల ఏర్పాటుతో నాడు ఆంధ్రప్రదేశ్లో ఉండగా నేడు తెలంగాణలో విభిన్న సంస్కృతుల వైభవంగా వెలుగుతుంది. నియోజకవర్గంలో జనాభా 2010 ప్రకారం చూస్తే 2 లక్షల పైగా జనాభా ఉండగా ప్రస్తుతం ఓటర్లపరంగా చూస్తే రెండు లక్షల 37వేల 485 ఓటర్లు ఉన్నారు. 200 వరకు గిరిజన తండాలు ఉన్నాయి. కాగా నూతనంగా ఏర్పడిన మండలాలతో కలిపి ఏడు మండలాలుగా నారాయణఖేడ్ ప్రాంతం కొనసాగుతుంది. ఈ ప్రాంతంలో ప్రతి వ్యక్తి దాదాపుగా మూడు నుండి నాలుగు భాషలను అనర్ గళంగా మాట్లాడ గలుగుతారు, కన్నడ, మరాఠీ, హిందీ, తెలుగు భాషలతో పాటు గిరిజనుల భాష అయినా లంబాడ భాషను అన్ని